ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com










# హైదరాబాద్ రవీంద్రభారతిలో గౌరవ డాక్టరేట్ అందుకున్న డాక్టర్ దియ్యాల శ్రీనివాస్, డాక్టర్ కాటసాని వెంకటరెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:- డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ జాతియ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దోమన చిన్నారావు ఆధ్వర్యంలో రవీంద్ర భారతి హైదరాబాద్ ఏసి ఆడిటోరియంలో డాక్టర్ అలపాటి సభ అధ్యక్షతన మరియు డాక్టర్ అరవ రవీంద్రబాబు సారధ్యంలో మంగళవారం ఘనంగా గౌరవ డాక్టరేట్లు మరియు జాతీయ అవార్డులు - 2024 కార్యక్రమం ఘనంగా జరిగింది . సంస్థ జాతీయ అధ్యక్షులు డాక్టర్ దోమన చిన్నారావు మాట్లాడుతూ ఎంతోమందికి గౌరవ డాక్టరేట్లు , ఎంతో ఆనందం ఉందని కొనియాడారు. గౌరవ డాక్టరేట్లు అవార్డులు ముఖ్యఅతిథిలు చేతులు మీద ప్రధానం చేయడం గొప్ప విషయం అని కొనియాడారు. ముఖ్య అతిథి డాక్టర్ దాడి సత్యనారాయణ విశాఖ మాజీ నగర మేయర్ మాట్లాడుతూ డాక్టర్ సామాజి కార్యక్రమంలు నిర్వహిస్తూ కడప జిల్లా పోరుమామిళ్లకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ ప్రగతి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ దియాల శ్రీనివాసులు, శ్రీ రామ సాయి సేవా సమితి అధ్యక్షులు డాక్టర్ కాటసాని వెంకటరెడ్డికి హైదరాబాద్ రవీంద్ర భారతిలో చిన్నారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టరేట్, అవార్డును ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు.పలువురి పేద ప్రజలకు సేవా కార్యక్రమాలు అందిస్తూ మరోవైపు జర్నలిస్టు రంగంలో ప్రజలకు నిష్పక్షపాతంగా నిజాయితీగా ప్రజలకు సేవలందిస్తున్నదియ్యాల శ్రీనివాసులు పోరుమామిళ్ల ప్రాంతంలోసామాజిక సేవా రంగంలో 25 సంవత్సరాలు ప్రజలకు సేవలందిస్తు. పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, బ్యాగులు, పెన్నులు, విద్యాసామాగ్రి ఇవ్వడం జరిగింది. విద్యార్థులకు సైన్సూ టైం లో దాదాపు పదివేల మంది విద్యార్థులకు ఉచితంగా హోమియో మెడిసిన్ ఉచితంగా అందించడం జరిగింది.

అలాగే శ్రీరామ సాయి సేవా సమితి అధ్యక్షుడు కాటసాని వెంకటరెడ్డి, దియ్యాల శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్యపై అవగాహన సదస్సులు ఇవ్వడం సామాజిక బాధ్యతగా మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం. రక్తదానం నిర్వహించడం. కరోనా టైంలో ఎంతోమంది నిరుపేదలకు బియ్యం, కందిపప్పు, చింతపండు, బెల్లం, చెక్కెర, సబ్బులు, తదితర నిత్యావసర వస్తువులు కూరగాయలు అందివ్వడం జరిగింది అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమాలు ఉచిత మెడికల్ క్యాంపులు ఏర్పాటు నిర్వహించడం అనాధ ఆశ్రమం విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి ప్రతి జనవరి ఫస్ట్ కేక్ కట్ చేయడం వారికి స్వీట్స్, పండ్లు అందివ్వడం అనేక సేవా కార్యక్రమాలు. నిర్వహించినందుకు వారి సేవను గుర్తించి డాక్టరేట్ అవార్డు అందివ్వడం గర్వకారణంగా ఉందన్నారు మా పై మరింత బాధ్యతలు పెరిగాయి అన్నారు.













# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com

సంపుటి:01 సంచిక:14 బుధవారం అక్టోబర్ 30, 2024 ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి పేజీలు :10 వెల:రూ 5/-

published from Kadapa, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




సీఎం చంద్రబాబును కలిసిన కపిల్‌దేవ్ - గోల్ఫ్ కోర్టు ఏర్పాటుపై చర్చ 2

# వృద్ధులకు రూ.5లక్షల ఫ్రీ హెల్త్ ఇన్సూరెన్స్

న్యూఢిల్లీ:దేశంలో 70ఏళ్లకు పైబడి వృద్ధులకు రూ.5లక్షల ఉచిత ఆరోగ్య బీమా పథకం 'ఆయుష్మాన్ భారత్' ను ప్రధాని నరేంద్ర మోదీ మంగళవారం ప్రారంభించారు. ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయు ర్వేద- ఏఐఐఏలో జరిగిన కార్యక్ర మంలో అర్హులైన వారికి 'అయుష్మాన్ భారత్ వయ వందన' కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ప్రధాని మోదీ, ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం పురోగతి వేగం పుంజుకుంటుందని అన్నారు. అందుకోసం ఐదు మూలస్తంభాలతో ఆరోగ్యం విధానం ఏర్పాటు చేసిందని తెలిపారు. నివా రణ, ఆరోగ్య సంరక్ష ణ, సకాలంలో రోగనిర్ధరణ, సరసమై ధరల్లో మందులు -చికిత్స, పట్టణాలు-గ్రామాల్లో సరైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల ఏర్పాటు- హెల్త్‌కేర్ రంగంలో సాంకేతిక విస్తరణ పై దృష్టి సారించామని మోదీ చెప్పారు. "పేద ప్రజల కోసం రూ.5లక్షల వరకు వైద్య ఖర్చులు భరించేలా మా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆయుష్మాన్ భారత్ యోజన ద్వారా సూమారు 4 కోట్ల మంది పేదలు లబ్ధి పొందారు. 70ఏళ్లకు పైబడిన వారిని ఆయుష్మాన్ భారత్ కింద కవర్ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ ఈరోజు నేరవేర్చాం.

ఒకప్పుడు వైద్యం కోసం ఇళ్లు, భూములు, నగలు అమ్మేసేవారు. ఇక తీవ్రమైన వ్యాధులు వస్తే- దాని చికిత్సకు అయ్యే ఖర్చు విని వణికిపోయేవారు. డబ్బు లేకపోవడం వల్ల వైద్యం చేయించుకోలేని నిస్సహాయత ఉండేది. ఆ నిస్సహాయతలో నా పేద సోదరీమణులను చూడలేకపోయాను. అందుకే అయుష్మాన్ భారత్ పథకం కింద రూ.5లక్షల వరకు వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించాలని నిర్ణయిం చాము" అని ప్రధాని మోదీ అన్నారు. ధన్వంతర దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపా రు. ఈసారి జరిగే దీపావళి ప్రత్యే కమన్న మోదీ,




ప్రజలకు ముం దస్తు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. 500ఏళ్ల తర్వాత అయోధ్య రామాలయంలో దీపాలు వెలిగిస్తారన్నారు. ఈసారి 14సంవత్సరాల తర్వాత కాదు, 500 ఏళ్ల తర్వాత రాముడు అయోధ్యకు తిరిగివచ్చారని అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యము అన్న మోదీ, ఆయు ర్వేద దినోత్సవం పేరుతో ప్రాచీన సంప్రదాయాలు వ్యాప్తి చెందుతు న్నాయ న్నారు."ఆరోగ్యం, ఐశ్వర్యా న్నిచ్చే ఈ పండుగ కేవలం యాదృచ్ఛికమే కాదు, భారతీయ సంస్కృతికి ప్రతీక. ఆరోగ్యమే మహాభా గ్యము అని మన సాధువులు చెప్పారు. ఈ ప్రాచీన ఆలోచనలు ఆయుర్వేద దినోత్సవం పేరుతో విస్తరిస్తున్నాయి. 150కి పైగా దేశాల్లో ఆయుర్వేద దినోత్స వాన్ని జరుపుకోవడం- ప్రపం చం ఆయు ర్వేదం వైపు అట్రాక్ట్ అవుతుంది అనడానికి నిదర్శనం" అని మోదీ తెలిపారు.దిల్లీ, బంగాల్‌లోని వృద్ధులకు ప్రధాని మోదీ క్షమాపణ చెప్పారు. రాజకీయ కారణాలతో ఆ రాష్ట్రా ప్రభు త్వాలు ఆయుష్మాన్ భారత్‌ను అమలు చేయడం లేదని విమర్శించారు. వృద్ధులు పడుతున్న బాధలు తెలిసి నా ఈ విషయంలో తాను ఏం చేయలేనని అన్నారు.




# రండి .. కలిసి పనిచేద్దాం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

ప్రపంచంలోనే వాణిజ్య దిగ్గజం యాపిల్ సంస్థ కేంద్ర కార్యాలయాన్ని మంత్రి నారా లోకేష్ సందర్శించారు. యాపిల్ వైస్ ప్రెసిడెంట్ (ఆపరేషన్స్) ప్రియా బాలసుబ్రహ్మణ్యంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. బలమైన మౌలిక సదుపాయాలు, స్నేహపూర్వక వ్యాపార విధానాలతో ముందుకు సాగుతున్న తమ ప్రభుత్వం యాపిల్ విస్తరణకు అవసరమైన మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు. ఏపీలోని నాలుగు ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్లలో అనుకూల ప్రాంతాన్ని అన్వేషించండని, కోరుకున్న చోట తయారీ యూనిట్ స్థాపనకు అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

మిగతా 2లో

## సత్య నాదెళ్ల, శంతను నారాయణ్‌తో లోకేష్ భేటీ



రాష్ట్రాన్ని టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు సీఎం చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారని ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఏపీకి పెట్టుబడుల సాధనే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ఆయన మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఒకసారి ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించాల్సిందిగా సత్య నాదెళ్లను మంత్రి ఆహ్వానించారు. 2



## ఏ ప్రాజెక్టుకు వెళ్ళినా విధ్వంసమే కనిపిస్తోంది : మంత్రి నిమ్మల


ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పూలసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ ను పూర్తి చేయకుండానే జాతికి అంకితం అంటూ మోసం చేసిన ఘనత మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డిదేనని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మంగళవారం ప్రకాశం జిల్లా దోర్నాల మండలం కొత్తూరు వద్ద వెలిగొండ ప్రాజెక్ట్ టన్నెల్ ను రామానాయుడుతో కలసి రాష్ట్ర మంత్రులు డోలా బాలవీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ... జిల్లాకే తలమానికంగా ఉన్న వెలిగొండ ప్రాజెక్ట్ కు ఉన్న ప్రాధాన్యత ఎటువంటిదో రైతన్నలకు తెలుసన్నారు. అటువంటి ప్రాజెక్ట్ జాతికి అంకితం అంటే జిల్లా రైతు కుటుంబాలు మొత్తం హాజరై కన్నుల పండుగగా జరగాలన్నారు. అలాంటిది ఎన్నికలకు ముందు హడావుడిగా పూర్తి కాని ప్రాజెక్ట్ ను జాతికి అంకితం అని ప్రజలను మోసం చేసిన ఘనత జగన్ కే దక్కుతుందన్నారు.వెలిగొండ ప్రాజెక్ట్ ను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేసి రైతన్నల ఆశలు నెరవేరుస్తామని చెప్పారు. 2014-19 మధ్య టీడీపీ పాలనలో వెలిగొండ ప్రాజెక్టుకు 1373 కోట్లు కేటాయించి 96శాతం ఖర్చు చేశాం. కానీ గత ఐదేళ్ళలో జగన్ పాలనలో 3518 కోట్ల బడ్జెట్ కేటాయించి కేవలం 170 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. టన్నెల్స్, ఫీడర్ కెనాల్, రిజర్వాయర్ పనులు , నిర్వాసితులకు 880 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా.. ఒక రూపాయి కూడా ఇవ్వకుండానే ఎన్నికల ముందు వెలిగొండను జాతికి అంకితం చేయటం జగన్ మార్క్ మోసం. రెండో టన్నెల్ లో తవ్విన రెండు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని మొదటి టన్నెల్ చివర భాగాన పోశారు. మట్టిని తొలగించకుండా నీరు వదలడం సాధ్యం అవుతుందా. రెండో టన్నెల్ 12వ కిలో మీటర్ వద్ద మూడేళ్ళ క్రితమే టన్నెల్ బోరింగ్ మెషిన్ పాడైతేన్ఎందుకు బయటకు తీయలేకపోయారు. టిబిఎం మెషిన్ బయటకు తీయకుండా నీళ్ళు ఇవ్వడం సాధ్యమేనా. రెండు టన్నెల్స్ నుండి 11,500 క్యూసెక్కుల నీరు తరలించాల్సి ఉండగా.. కనీసం 10 క్యూసెక్కుల నీరు కూడా తీసుకెళ్ళలేని పరిస్థితి వచ్చింది.53 టిఎంసిల సామర్ధ్యం ఉన్న నల్లమలసాగర్ లో కనీసం అర టిఎంసి నీరు కూడా నిల్వ చేయలేని పరిస్థితి ఉంది. ఏపీలో ఏ ప్రాజెక్టుకు వెళ్ళినా జగన్ మోహన్ రెడ్డి విధ్వంసమే కనిపిస్తోంది.

మిగతా 2లో

## పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీఎం స్వా నిధి పథకం

పీఎం స్వా నిధి అమలులో జాతీయ స్థాయిలో ఉత్తమ పనితీరుకనపరిచిన అధికారులు, బ్యాంకర్లకు అభినందనలు



-పీఎం స్వా నిధి లో రాష్ట్ర స్థాయిలో 38 అవార్డులు

-రాష్ట్రంలో ప్రతి ఒక్కరి ఆదాయం రెట్టింపు చేయాలన్నదే ముఖ్యమంత్రి ఆశయం

-పీఎం స్వా నిధి పథకాన్ని డ్వాక్రా సంఘాలు, చిరువ్యాపారులు వినియోగించుకోవాలి

-ఈ పథకంలో బ్యాంకుల నుంచి 7 శాతం సబ్సిడీ అందిస్తున్నాం

-రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ

2

## వైఎస్ అభిమానులకు విజయమ్మ బహిరంగ లేఖ !



-జరగకూడనివన్నీ నా కళ్ళముందే జరిగిపోతున్నాయి

-నా కుటుంబానికి ఏ దిష్టి తగిలిందో అర్థం కావట్లేదు

- ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్లు మాట్లాడుతున్నారు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల మధ్య జరుగుతున్న ఆస్తి పోరుపై వారి తల్లి వైఎస్ విజయమ్మ ఈరోజు స్పందించారు. రాజశేఖర్ రెడ్డి గారు ప్రేమించే ప్రతి హృదయానికి, ఈ కుటుంబాన్ని ఆదరించి అక్కున చేర్చుకున్న ప్రతి ఒక్కరికీ మీ విజయమ్మ చేస్తున్న అభ్యర్థన' అంటూ ఆమె తన లేఖను ప్రారంభించారు...

రాజశేఖర్ రెడ్డి గారు ప్రేమించే ప్రతి హృదయానికి, ఈ కుటుంబాన్ని ఆదరించి అక్కున చేర్చుకున్న ప్రతి ఒక్కరికీ మీ విజయమ్మ చేస్తున్న అభ్యర్థన.ఇప్పుడు జరుగుతున్న సంఘటనలు చూస్తుంటే మనసుకి చాలా చాలా బాదేస్తుంది. పెద్దలంటారు.. ఇంటి గుట్టు వ్యాధి రట్టు.. తెరిచిన పుస్తకం అని రాజశేఖర్ రెడ్డి గారు ఎప్పుడు అనేవారు. అయితే ఇలా కాదు. చెప్పాలంటే రాజశేఖర్ రెడ్డి గారు, నేను, నా పిల్లలు చాలా సంతోషంగా ఉండేవాళ్ళం.నా కుటుంబానికి ఏ దిష్టి తగిలిందో నాకు అర్థం కావడం లేదు. నేను అడ్డుకోవడానికి ఎంత ప్రయత్నించినా, జరగకూడనివి అన్ని నా కళ్ళముందే జరిగి పోతున్నాయి. ఈ కుటుంబం గురించి ఎవరికి ఇష్టం వచ్చినట్లు వాళ్ళు మాట్లాడుతున్నారు. అబద్దాల పరంపర కొనసాగుతుంది. తెలిసి కొంత తెలియకుండా కొంత మాట్లాడుతున్నారు. ఎంతగానో అవి దావాలనంగా ఎక్కడెక్కడికో పోతున్నాయి. ఇవి కంటిన్యూ అవ్వకూడదు. నా పిల్లలిద్దరికీ కాదు.. చెప్పాలంటే ఇది రాష్ట్రానికి కూడా మంచిది కాదు. నేను మీ ముందుకు ఈ విషయంగా రాకూడదని అనుకున్నా. అయినా రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ కుటుంబం గురించి తప్పుగా మాట్లాడే వారందరినీ ఒకటి అడుగుతున్నా... ఈ కుటుంబాన్ని ప్రేమించిన వారు మీరు. మా జీవితంలో మీరందరూ భాగమే అనుకుంటున్నాను. ఇది రాజశేఖర్ రెడ్డి గారి కుటుంబం. రాజశేఖర్ రెడ్డి గారికి మేము ఎంతో.. మీరు కూడా అంతే. ఆయన మమ్మల్ని ఎలా ప్రేమించారో.. మిమ్మల్ని అంతగానే ప్రేమించారు. మీరు కూడా అంతకంటే ఎక్కువగా మా కుటుంబాన్ని ప్రేమించారు. అంతెందుకు.. రాజశేఖర్ రెడ్డి గారు మన మధ్యనుంచి వెళ్ళిపోయాక నా పిల్లలను, ఆయన ఉన్నప్పటి కంటే ఎక్కువగా ప్రేమించి, ఆదరించి అక్కున చేర్చుకున్నారు. అది నేను ఎన్నటికీ మరిచి పోలేను. అందుకు నా జన్మంతా మీకు రుణపడి ఉంటూ.. హృదయ పూర్వకంగా నా కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాను. మీ అందరికీ మీ ఆడబిడ్డగా రెండు చేతులు ఎత్తి మనవి చేసుకుంటున్నాను. దయచేసి ఈ కుటుంబం గురించి, నా పిల్లల గురించి తక్కువ చేసి మాట్లాడవద్దని కోరుతున్నా.

మిగతా 2లో

ప్రజాభూమి

## మూడు రోజుల పాటు పులివెందులలోనే జగన్

మొదటిపేజీ తరువాయి

వైసీపీ చీఫ్ జగన్ మోహన్ రెడ్డి బెంగళూరు నుంచి ఇడుపులపాయకు హెలికాప్టర్ లో చేరుకున్నారు. జగన్మోహన్ రెడ్డికి వైసీపీ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా జగన్మోహన్ రెడ్డి ఇడుపులపాయలోని వైయస్సార్ ఘాట్ వద్ద నివాళులు అర్పించారు.

జగన్ ను చూడడానికి వైసిపి కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

మూడు రోజుల పాటు జగన్ పులివెందులలోనే ఉండబోతున్నారు. కాగా, జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల పాటు ఇడుపులపాయలోనే ఉండి కడప జిల్లాలోని నేతలతో సమావేశాలు నిర్వహించనున్నారు. పార్టీ నేతలతో కలిసి వైసిపి పార్టీ బలోపేతానికి చర్చలు నిర్వహించనున్నారు. ఇదిలా ఉండగా.... జగన్మోహన్ రెడ్డి షర్మిల మధ్య ఆస్తి తగదాలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. దీంతో వీరిద్దరూ ఒకరిపై మరొకరు కేసులు వేసుకుంటున్నారు.

# వైఎస్ అభిమానులకు విజయమ్మ బహిరంగ లేఖ !



మొదటిపేజీ తరువాయి

ముఖ్యంగా సోషల్ మీడియా లో కల్పిత కథలు రాయవద్దు. దూషణలు చేయవద్దు. ఈ కుటుంబం మీద నిజమైన ప్రేమ ఉంటే.. ఇంతకంటే ఎక్కువ మాట్లాడవద్దు. Blood is thicker than water. వాళ్ళు ఇద్దరు సమాధాన పడతారు. మీరెవరు రెచ్చ గొట్టవద్దని నా మనవి. నేను నమ్మిన దేవుడు యేసయ్య.. సమాధాన కర్త. నా బిడ్డల సమస్యలకు పరిష్కారం ఇస్తాడని నా నమ్మకం.ఇటీవల వైవీ సుబ్బారెడ్డి, విజయ సాయి రెడ్డి, ఇతరులు అందరూ... వాళ్ళు మాట్లాడుతున్నది వాళ్ళు ప్రేమించే YSR గురించి అని మరిచి.. తీస్తున్నది ఆయన కుటుంబ పరువు అని స్పృహ లేకుండా.. ఎన్నో అసత్యాలు చెప్పారు. YSR గారు బ్రతికి ఉండగానే ఆస్తులు పంచేశారు అని అన్నారు. ఇది అవాస్తవం. YSR గారు పిల్లలు ఇద్దరు పెరుగుతున్న రోజుల నుండి, కొన్ని ఆస్తులు పాప పేరు మీద.. అలాగే కొన్ని ఆస్తులు జగన్ పేరు మీద పెట్టారు. అది ఆస్తులు పంచడం ముమ్మాటికీ కాదు. YSR గారు బ్రతికి ఉండగనే షర్మిలకు ఆస్తులు ఇచ్చేశారు అని లిస్ట్ చదివారు. అలాగే జగన్ పేరు మీద పెట్టిన ఆస్తుల లిస్ట్ చదివి ఉండాల్సింది.

YSR చేసింది పంపకం కాదు. కొన్ని ఆస్తులు ఇద్దరు బిడ్డల పేరు మీద పెట్టారు అంతే. విజయసాయి రెడ్డి గారు ఆడిటర్ గా ఉన్నారు కాబట్టి ఆయనకు అన్ని తెలుసు. వైవి సుబ్బారెడ్డి గారు ఈ ఇంటి బంధువుగా MOU పై సాక్షి సంతకం చేశారు. అయినా... మీడియాలో అవాస్తవాలు మాట్లాడటం నాకు చాలా బాధ కలిగించింది. అబద్ధాల పరంపర కొనసాగకుండా ఉండటానికి సూటిగా నిజం చెప్తున్న.వీరు ఇద్దరు నా పిల్లలు. వీరిని నేను, YSR గారు ఎంతో అపురూపంగా ప్రేమగా పెంచుకున్నాం. అమ్మగా నాకు ఇద్దరు సమానమే. అలాగే రాజశేఖర్ రెడ్డి గారి మాట సమానమే. ఆస్తులు కూడా ఇద్దరికీ సమానం అనేది నిజం. నలుగురు చిన్నబిడ్డలకు సమానంగా ఉండాలన్న YSR గారి ఆజ్ఞ నిజం. ఆస్తులు వృద్ధిలోకి తేవడంలో జగన్ కష్టం ఉందనేది నిజం. కానీ అన్ని ఆస్తులు కుటుంబ ఆస్తులే అన్నది నిజం. జగన్ బాధ్యత గల కొడుకు గా కుటుంబ ఆస్తులను సంరక్షించాలి అన్నది కూడా నిజం. YSR గారి చివరి రోజుల్లో, జగన్ ఆయనకు ఇచ్చిన మాట " నాన్న నీ తర్వాత ఈ లోకంలో, పాప మేలు కోరే వారిలో నేను మొదటి వాడిని " అని మాట ఇచ్చింది కూడా నిజం. ఇది "నాలో నాతో YSR అనే పుస్తకం"లో ఎప్పుడో రాశా. రాజశేఖర్ రెడ్డి గారు బ్రతికి ఉండగా ఆస్తులు పంచలేదు. ఉన్న ఆస్తులను ఒక్కొక్కరు చూసుకున్నారు. అందరం కలిసి ఉన్నాం. అన్ని కుటుంబ ఆస్తులే. ఇక పంచుదాం అనుకొనే సరికి, ఆయన ప్రమాదంలో వెళ్ళిపోయారు.

ఈ విషయం ఆడిటర్ గా సాయి రెడ్డి కి స్పష్టంగా తెలుసు. తెలిసి కూడా అవాస్తవాలు మాట్లాడారు. రాజశేఖర్ రెడ్డి గారు మన మధ్య నుంచి వెళ్ళిపోయాక.. 2009 నుంచి 2019 వరకు 10 ఏళ్లు కలిసి ఉన్నారు. డివిడెండ్ రూపంలో జగన్ వాటా తీసుకొని, 200 కోట్లు పాప భాగానికి ఇచ్చారు. MOU ప్రకారం జగన్ 60 శాతం.. పాపకు 40 శాతం అయితే, MOU కు ముందు...సగం సగం డివిడెండ్ తీసుకొనే వారు.. ఎందుకంటే పాపకు సమాన వాట ఉంది కాబట్టి. వీటి అన్నింటికీ అప్పుడు, ఇప్పుడు, నేనే సాక్షిని. 2019 లో సిఎం అయిన రెండు నెలలకు, డివైడ్ అవ్వాలని ఇజ్రాయిల్ లో జగన్ ప్రపోజల్. జగన్ చెప్పింది ఏంటంటే... "పిల్లలు పెద్ద వాళ్ళు అయ్యారు..నాకు అల్లుళ్ళు వస్తారు.. నీకు అల్లుడు, కోడలు వస్తారు.. మనం కలిసి ఉన్నట్లు వాళ్ళు కలిసి ఉండకపోవచ్చు..కాబట్టి విడిపోదాం" అన్నాడు.

అలా 2019 వరుకు కలిసి ఉన్న కుటుంబం, ఆస్తుల పరంగా విడిపోవాలని నిర్ణయం జరిగింది. ఆ తర్వాత విజయవాడలో, నా సమక్షంలో , ఆస్తుల్లో ఇవి జగన్ కి, ఇవి పాప కి అని అనుకున్నారు. 2019 లో అప్పుడు రాసిన MOU నే ఈ MOU. ఇది జగన్ నోటితో చెప్పి.. ఆయన చేతితో రాసిన MOU నే ఇది. హక్కు ఉంది కాబట్టే పాప కి 200 కోట్లు డివిడెండ్లు ఇచ్చారు. పాపకి హక్కు ఉంది కాబట్టే MOU రాసుకున్నారు. అఫిషియల్ గా రాసుకున్నారు. MOU లో పాపకు ఇవ్వాల్సిన ఆస్తులు జగన్ గిఫ్ట్ గా ఇస్తున్నవి కాదు. జగన్ భాధ్యత గా ఇస్తున్నవి. అటాచ్ మెంట్ లో లేవు కాబట్టి, MOU లో ఉన్న సరస్వతి షేర్స్ 100 శాతం, MOU లో లేని ఎలహంక ప్రాపర్టీ 100 శాతం, పాపకు వెంటనే ఇస్తాను అని జగన్ అప్పుడే మాట ఇచ్చి సంతకం పెట్టాడు. ఇవి కూడా ఇవ్వకుండ.. ఆటాచ్ మెంట్లో లేని ఆస్తుల విషయంలో కూడా పాపకు అన్యాయం జరిగింది. పాప భాగానికి వచ్చిన భారతి సిమెంట్స్, సాక్షి మీడియా, YSR గారి ఇల్లు ఇలాంటివి కేసుల తర్వాత ఇవ్వాల్సి ఉంది. 2019 వరకు కలిసి ఉన్నాము. షర్మిలమ్మ ను బిజినెస్ లో ఇన్వాల్వ్ చేయలేదు.

అయినా షర్మిలమ్మ పాలిటిక్స్ లో జగన్ చెప్పినట్లు చేసింది. జగన్ కోసం నిస్వార్థంగా కష్టపడింది. జగన్ అధికారంలో రావడానికి పాప కృషి ఎంతో ఉంది.జన్మనిచ్చిన ప్రతి తల్లిదండ్రులకు బిడ్డలు అందరూ సమానమే. ఒక బిడ్డ ఇంకో బిడ్డకు అన్యాయం చేస్తుంటే, చూసి తట్టుకోవడం చాలా కష్టం. తల్లిగా, అన్యాయం జరిగిన బిడ్డ పక్షాన ఉండి మాట్లాడటం నా విధి, నా ధర్మం. ఇంత మంది పెద్ద మనుషులు చెప్తున్న అబద్ధాల మధ్య నిజం తెలియాలనే.. ఇన్ని విషయాలు చెప్పాల్సి వచ్చింది. వాస్తవాలు ఇవే... అయినప్పటికీ, వాళ్ళు ఇద్దరు అన్నా చెల్లెళ్ళు.

ఇది వాళ్ళిద్దరి సమస్య. ఈ సమస్యను వారే పరిష్కరించుకుంటారు.రాజశేఖర్ రెడ్డి గారు ఉండి ఉంటే ఈ ఆస్తుల సమస్య ఉండేది కాదు. ఇంతటి వివాదం జరిగేది కాదు. ఆస్తుల విషయంపై నేనూ ఇలా రావాల్సిన అవసరం పడేది కాదు. అయినా దీని విషయంగా జరుగుతున్న రచ్చను చూసి.. నా మాటలు మాత్రమే ఆపుతాయనీ విశ్వసిస్తూ.. నేను రాకపోతే ఇలానే కొనసాగుతుందని.. మీ ముందుకు రావాల్సి వచ్చింది.మరొక్కసారి మీ అడబిడ్డగా ప్రతి ఒక్కరినీ, ఇష్టం వచ్చినట్లు మాట్లాడవద్దని కోరుకుంటూ... అని లేఖ ముగించారు.

# ఏ ప్రాజెక్టుకు వెళ్ళినా విధ్వంసమే కనిపిస్తోంది : మంత్రి నిమ్మల

మొదటిపేజీ తరువాయి

కడప జిల్లాకు చెందిన తమ అనుచరుడికి వెలిగొండ హెడ్ రెగ్యులేటర్ పనులు అప్పగించారు. పనులు పూర్తి చేయకుండానే ఆయన నిధులు తీసుకుని వెళ్ళిపోయారు. 2024 మార్చిలో ప్రాజెక్టుకు భూమి లిచ్చిన రైతులకు నోటీసులు ఇచ్చి సభకు రాకుండా అడ్డకున్నారు. రెండు దశల్లో వెలిగొండ ప్రాజెక్టును వెనువెంటనే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు అని మంత్రి నిమ్మల పేర్కొన్నారు. మంగళవారం ఉదయాన్నే పూల సుబ్బ య్య వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి దోర్నాల మండలం, కొత్తూరు సమీపంలోని రెండు సొరంగా లను మంత్రులు పరిశీలించారు. అధికారులతో మాట్లాడి ప్రాజెక్ట్ కు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు, మార్కాపురం, ఎస్.ఎన్ పాడు, కనిగిరి, గిద్దలూరు, కందుకూరు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ రావు, కందుల నారాయణరెడ్డి, బి.ఎన్.విజయకుమార్, డా. ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి, ముత్తుముల అశోక్ రెడ్డి, ఇంటూరు నాగేశ్వర రావు, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన్ డా.నూకసాని బాలాజీ, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జీలు డా.లక్ష్మి, ఏరిక్షన్ బాబు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదీత్ వెంకట త్రివినాగ్, సీఈ శ్యాంప్రసాద్, ఎస్ఈ అబూతలీం, తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పీఎం స్వా నిధి పథకం

మొదటిపేజీ తరువాయి

పేదలంతా పీఎం స్వా నిధి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పి. నారాయ ణ అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పీఎం స్వా నిధి పథకం రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమంలో మంగళవారం మంత్రి నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వచ్చే ఏడాది జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఇంకా ఎక్కువ అవార్డులు సాధించాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. కోవిడ్ సమయంలో మొదట నష్ట పోయింది స్ట్రీట్ వెండర్స్ అని వారి కోసం కేంద్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకొచ్చిందని అందులో ముఖ్యంగా పీఎం స్వానిధి పథకమన్నారు. ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రతి ఒక్కరి ఆదాయం రెట్టింపు కావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామన్నారు. రాష్ట్రంలో అందరి ఆదాయం రెట్టింపు కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారనన్నారు. అందుకు అనుగుణగా మెప్మాలో అనేక కార్యక్రమాలు తీసుకుని పని చేస్తున్నామన్నారు. గతంలో పేదల ఆదాయం రెండింతలు చేయాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలతో 2014 నుంచి 2019 వరకు మెప్మాలో అనేక పథకాలు అమలు చేశామన్నారు. ఇప్పుడు ప్రజలందరికీ మేలు చేయడానికి, అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవాలన్న ఉద్దేశ్యంతో వివిధ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అందుకే ఐఏఎస్ అధికారిని మెప్మా కు ఎండీ కావాలని ముఖ్యమంత్రిని అడిగి మరీ అధికారిని ని తీసుకొచ్చానన్నారు. అంతకుముందు ఈ శాఖకు ఐఏఎస్ అధికారి లేరన్నారు. కేంద్రం ఫండ్స్ ను సద్వినియోగం చేసుకోవడానికి అందరూ కృషి చేయాలన్నారు. పథకాన్ని సమర్థవంతంగా వినియోగించుకుని పేదరికం నుంచి బయటపడాలన్నారు. పీఎం స్వానిధి క్రింద మొదటి సారి రుణం రూ.10 వేలు తీసుకుని సక్రమంగా చెల్లిస్తే మరలా రూ. 20 వేలు ఇవ్వడం అవి కూడా సంవత్సరంన్నర కాలంలో కడితే రూ. 50 వేలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతటితో ఆగిపోదు కోటి రూపాయలు ఆపైన కోటిన్నర పొందవచ్చన్నారు. ప్రభుత్వ సహకారం కూడా ఇందులో ఉంటుందన్నారు. పీఎం స్వా నిధి పథకం కింద లబ్ధిదారులకు రుణాలపై కేంద్రం 7 శాతం వడ్డీ రాయితీ ఇస్తుందన్నారు. కేవలం 4.5 శాతం వడ్డీ మాత్రమే లబ్ధిదారులు భరించాల్సి ఉంటుందన్నారు. పీఎం స్వానిధి పథకం కింద తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లిస్తే కోట్లల్లో రుణాలు పొందవచ్చన్నారు... ఈ రుణాలను సక్రమంగా వినియోగించుకుని అభివృద్ధిని సాగించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ భద్రతా పథకాల్లో భాగంగా ప్రధానమంత్రి జన్ ధన్ యోజన, ప్రధానమంత్రి జీవన జ్యోతి యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన తదితర పథకాలతోపాటు వన్ నేషన్ వన్ రేషన్ కార్డు అనే పథకాలను తీసుకొచ్చిందన్నారు.. రాష్ట్రం నుంచి పీఎం స్వా నిధి పథకం కింద 5 లక్షల 48 వేల 957 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. వచ్చిన దరఖాస్తుల్లో 5 లక్షల 2 వేల 894 మంది పేదలకు రుణాలిచ్చారన్నారు. పీఎం స్వానిధి అమలులో జాతీయ స్థాయిలో ఉత్తమ పనితీరు కనపరిచిన అధికారులు, బ్యాంకర్లకు అభినందనలన్నారు. రుణ మంజూరులో ఉత్తమ పనితీరు కనబరచిన అవార్డులు గెలిచిన గుంటూరు కార్పొరే షన్, పుత్తూరు, రాయచోటి మేజర్ మున్సిపాలిటీ కమిషనర్లకు అభినందనలన్నారు. అత్యుత్తమ పనితీరు కనపరిచి రాష్ట్ర స్థాయిలో అవార్డులు సాధిం చిన పలు మైనర్ మున్సిపాలిటీ కమిషనర్లు, బ్యాంక ర్లకు కు అభినంద నలన్నారు. పేద మహిళలు లక్షాధికారులు కావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యంగా రాష్ట్రంలో వివిధ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. 2020-2024... మధ్య కాలంలో 5.03 లక్షల మందికి 741 కోట్లు రుణాలను అందించగా.. 2024 లోనే పేదలకు 288 కోట్లు రుణాలు అందించామన్నారు.సాంకేతికను ఎక్కువ వాడితే మోసానికి ఆస్కారం ఉండదని, ప్రతి డిజిటల్ ట్రాన్సాక్షన్ కు ప్రోత్సాహం ఉందన్నారు. పీఎమ్ స్వానిధి పథకం సమర్థవంతంగా అమలు చేసినందుకు రాష్ట్ర స్థాయిలో 38 మందికి అవార్డులు పీఎం స్వా నిధి ప్రైస్ అవార్డులను ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. పలు మున్సిపాల్టీల కమిషనర్లు, బ్యాంకు అధికారులకు ఈ అవార్డులు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం "పీఎం స్వా నిధి" పథకం ద్వారా పేదలకు ఆర్థిక సాయం అందించి వారి అభివృద్ధికి కృషి చేసినందుకు ఎన్. తేజ్ భరత్, మిషన్ డైరెక్టర్ మరియు మెప్మా డైరెక్టర్ కు మంత్రి అభినందించారు. ఎస్ ఎస్ బీసీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ దాస్యం మాట్లాడుతూ పేదలకు లబ్ది చేసినందుకు అధికారులకు, బ్యాంకర్లకు అవార్డులు ఇవ్వడం అభినందనీయమన్నారు. లబ్దిదారులు తొలుత పదివేలు లోన్ తీసుకుని సక్రమంగా చెల్లిస్తే 50 వేలు వరకు లోన్లు తీసుకోవచ్చన్నారు. రుణాలు సకాలంలో చెల్లించిన వారికి పది లక్షల ముద్ర లోన్లను సైతం తీసుకోవచ్చు..పారిశ్రామిక వేత్తలుగా ఎదిగేందుకు 5 కోట్ల వరకు రుణం పొందే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం రాష్ట్రం లో పిఎం స్వా నిధి పథకం క్రింద 10 కోట్ల రూపాయల చెక్కులను మంత్రి నారాయణ అందించారు. కార్యక్రమంలో విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యాన చంద్ర, విశాఖ పట్టణం మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, గుంటూరు మున్సిపల్ కమిషనర్ పి. శ్రీనివాసరావు, ఎస్బీఐ డీజీఎం, మనీష్ కుమార్ సింగ్, ఎన్టీఆర్ జిల్లా పీడీ మెప్మా వెంకట నారాయణ, తదితర అధికారులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబును కలిసిన కపిల్‌దేవ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-


ఆంధ్రప్రదేశ్‌లో గోల్ఫ్ కోర్టు ఏర్పాటు గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాజీ క్రికెటర్ కపిల్ దేవ్ చర్చించారు. ఉండవల్లిలో ముఖ్యమంత్రి చంద్రబాబుని భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ కలిశారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్నితో కలిసి కపిల్ దేవ్ సీఎం చంద్రబాబు వద్దకు వెళ్లారు. రాష్ట్రంలో గోల్ఫ్ కోర్టు ఏర్పాటుపై చర్చించారు.లెజెండరీ క్రికెటర్, పీజీటీఐ ఛైర్మన్ కపిల్ దేవ్, ఆయన ప్రతినిధులతో భేటీ ఎంతో ఆహ్లాదకరంగా సాగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు సామాజిక మాధ్యమం ఏక్స్‌లో వెల్లడించారు. అమరావతిలో అంతర్జాతీయ గోల్ఫ్ కోర్స్ క్లబ్, అనంతపురం, వైజాగ్‌లలో ప్రీమియర్ గోల్ఫ్ కోర్స్ క్లబ్‌లను ఏర్పాటు చేయడంపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ క్రీడా రంగాన్ని విస్తరించడం గురించి చర్చించామన్నారు.తద్వారా మన యువతలో గోల్ఫ్ పట్ల మక్కువను పెంపొందిస్తుందని, తదుపరి తరం గోల్ఫ్ క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మన పౌరులకు ఇలాంటి మరిన్ని అవకాశాలు, సౌకర్యాలను కల్పించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌ను క్రీడా నైపుణ్యానికి నిజమైన హబ్‌గా మార్చడానికి క్రీడా దిగ్గజాల సహకారానికి తాము ఎదురుచూస్తున్నామని చంద్రబాబు అన్నారు.

# రండి .. కలిసి పనిచేద్దాం

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ టెక్నాలజీ, మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ గా తీర్చిదిద్దడానికి చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నామన్నారు. యాపిల్ సంస్థ నవీన ఆవిష్కరణలపై దృష్టి సారించేందుకు తమ మద్దతు ఉంటుందన్నారు. ఇప్పటికే విశాఖపట్నంలో టీసీఎస్ సంస్థ తమ కార్యకలాపాల నిర్వహణకు ఏర్పాట్లు చేసుకుంటోందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అత్యంత నైపుణ్యం కలిగిన వర్క్‌ఫోర్స్, అధునాతన సాంకేతిక పర్యావరణ వ్యవస్థ ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ప్రధాన మార్కెట్లకు సులభతర యాక్సెస్ కలిగిన ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు వ్యూహాత్మక ప్రదేశమన్నారు. తయారీ, పంపిణీలకు తమ వద్ద అనువైన ఎకోసిస్టమ్ ఉందన్నారు. లాజిస్టిక్స్, సప్లయ్ చైన్ నిర్వహణకు భరోసా నిస్తూ ఆధునిక నౌకాశ్రయాలు, రహదారి మార్గాలతో ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. తయారీ యూని ట్లకు అనుకూల విధానాలు, పన్ను ప్రోత్సాహకాలతో ఆంధ్ర ప్రదేశ్ ముందున్నట్టు తెలిపారు. విదేశీ పెట్టుబడులకు అవసర ఫ్రేమ్‌వర్క్‌ను ఏపీ అందిస్తోందని, యాపిల్ సంస్థ గ్లోబల్ ప్రొక్యూ రమెంట్ స్ట్రాటజీలో భాగస్వామ్యం వహించడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కేవలం ఆర్థిక వృద్ధిని సాధించడమేగాక సాంకేతిక పురోగతి, సమాజాభివృద్ధి లక్ష్యాల సాధనకు తమతో కలిసి దీర్ఘకాలిక భాగస్వామ్యం వహిం చాలని మంత్రి లోకేష్ కోరారు. ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసే అంశాన్ని పరిశీలిస్తామని ప్రియా సుబ్రహ్మణ్యం చెప్పారు.

మైక్రోసాఫ్ట్ సంస్థ సాఫ్ట్‌వేర్, క్లౌడ్ కంప్యూటింగ్, ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీలో గ్లోబల్ లీడర్‌గా ఉందని సత్య నాదెళ్ల వివరించారు. అక్టోబర్ 2024 నాటికి మైక్రోసాఫ్ట్ 3.1 ట్రిలియన్ల మార్కెట్ క్యాప్ కలిగి ప్రపంచంలోని అత్యంత విలువైన కంపెనీల్లో ఒకటిగా ఉందని చెప్పారు. 2023 ఆర్థిక సంవత్సరంలో మైక్రోసాఫ్ట్ దాని క్లౌడ్ సేవలు, ఏఐ-డ్రివెన్ సొల్యూషన్ రంగంలో బలమైన వృద్ధితో 211.9 బిలియన్ల ఆదాయాన్ని ఆర్జించిందని సత్య నాదెళ్ల వెల్లడించారు.ఏపీని టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు చంద్రబాబు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఐటీ హబ్‌లు, ఇన్నోవేషన్ పార్కులను నిర్మిస్తున్నాం. ఈ హబ్‌లను ప్రపంచ స్థాయి సాంకేతిక కేంద్రాలుగా తీర్చిదిద్దడంలో మైక్రోసాఫ్ట్ సహకారం అవసరమని విజ్ఞప్తి చేస్తున్నాం. క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డేటా సెంటర్‌ల ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్ ప్రపంచస్థాయి సంస్థలకు ప్రాంతీయ కేంద్రంగా మారే అవకాశాలు ఉన్నాయి. అటువంటి పెట్టుబడులకు అనుకూలమైన విధా నాలు, భూమి తమ వద్ద అందుబాటులో ఉన్నాయి' అని లోకేశ్ తెలిపారు. క్లౌడ్ సేవల్లో మైక్రోసాఫ్ట్ నాయకత్వంతో కలిసి తాము అత్యాధునిక సాంకేతిక పర్యావరణ వ్యవస్థను నిర్మించాలని భావిస్తున్నట్లు లోకేశ్ స్పష్టం చేశారు. అగ్రిటెక్‌కు ఏఐని అనుసంధానించడం వల్ల రాష్ట్ర వ్యవసాయ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయని ఆకాంక్షించారు. మైక్రోసాఫ్ట్ సాంకేతిక నైపుణ్యంతో ఉత్పాదకతను పెంచే వ్యవసాయ విధానాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు.'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో భాగంగా స్ట్రీమ్ లైన్డ్ అప్రూవల్స్, ఫాస్ట్ ట్రాక్ ప్రాజెక్ట్ ఇంప్లిమెంటేషన్, ప్రో-బిజినెస్ పాలసీలతో రాష్ట్రం వ్యాపార, వాణిజ్యరంగాలకు వేగవంతమైన సేవలను అందుబాటులోకి తెచ్చాం. ఏపీలో సిద్ధంగా ఉన్న మౌలిక సదుపాయాలు, డిజిటల్ గవర్నెన్స్ వ్యూహాత్మక లాజిస్టిక్‌లకు అనువుగా ఉంటాయి. క్లౌడ్-ఆధారిత ప్లాట్ ఫాంలను అమలు చేయడం, డేటా అనలిటిక్స్ కోసం ఏఐని ఉపయోగించడం, సైబర్ సెక్యూరిటీని మెరుగుపరచడం, స్మార్ట్ సిటీ కార్యక్రమాలను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుసరించే డిజిటల్ గవర్నెన్స్ విధానాలకు మైక్రోసాఫ్ట్ సహకారాన్ని కోరుతున్నాం' అని లోకేశ్ పేర్కొన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులకు అనువుగా ఉన్న అమరావతిని ఏఐ క్యాపిటల్‌గా తయారు చేయాలని భావిస్తున్నామని లోకేశ్ వివరించారు. ఇందులో భాగంగా ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. చంద్రబాబు నేతృత్వంలో అత్యాధునిక మౌలిక సదుపాయాలు, డైనమిక్ టెక్ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వ్యూహాత్మక భాగస్వామ్యం, ఆవిష్కరణల కోసం ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని సత్య నాదెళ్లను ఆయన కోరారు. ఈ సందర్భంగా పలువురు మైక్రోసాఫ్ట్ తెలుగు ఉద్యోగులు లోకేశ్‌తో ఫొటోలు దిగారు.అనంతరం శాన్‌ఫ్రాన్సిస్కోలో అడోబ్ సీఈఓ శంతను నారాయణ్‌తో లోకేశ్ భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టాలని విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు ఏపీ అన్నివిధాలా అనుకూలమైన ప్రాంతమని చెప్పారు. అడోబ్ కంపెనీ ప్రస్తుతం డిజిటల్ మీడియా, క్లౌడ్-ఆధారిత సేవల్లో అగ్రగామిగా ఉందని సీఈఓ శంతను నారాయణ్ పేర్కొన్నారు. ఫొటోషాప్, అక్రోబాట్, ఇల్లస్ట్రేటర్ వంటి సాధనాలను మరింత అందుబాటులోకి తెచ్చామని వెల్లడించారు. ఏఐ-పవర్డ్ ఇన్నోవేషన్స్ రంగంలో ఎప్పటికప్పుడు అప్‌డేటెడ్ వెర్షన్స్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు ఆయన వివరించారు. లోకేశ్ ప్రతిపాదనలపై కంపెనీ సహచరులతో చర్చించి ఏపీలో పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలిస్తామని శంతను నారాయణ్ తెలిపారు.'ఇన్నోవేషన్ అండ్ గ్రోత్ విజన్‌తో ఆడోబ్ చేస్తున్న కృషి ఏపీ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ విజన్‌తో సరిపోతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఈ-గవర్నెన్స్‌ని సమగ్రపర్చడం, గ్లోబల్ టెక్ హబ్‌గా మార్చడానికి సహకారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఏఐ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్నాం. డిజిటల్ విద్యా ప్లాట్‌ఫారంల్లో ఏఐ ఆధారిత పరిష్కారాలను ఏకీకృతం చేయడంలో భాగస్వామ్యం కావాలని కోరుతున్నాం' అని లోకేశ్ వెల్లడించారు.ఏపీలో అడోబ్ ఆర్ అండ్‌డీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని లోకేశ్ విన్నవించారు. ఆంధ్రప్రదేశ్ యువతను డిజిటల్ నైపుణ్యాలతో శక్తివంతం చేయాలనే కృతనిశ్చయంతో ఉన్నామని చెప్పారు. డిజిటల్ ఎడ్యుకేషన్‌ను మెరుగుపర్చడంలో భాగంగా డిజిటల్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫారమ్‌లను రాష్ట్రానికి తీసుకురావడానికి అడోబ్ తరఫున సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. డాక్యుమెంట్ ప్రొడక్టివిటీ, ఏఐ పవర్డ్ టూల్స్‌లో అడోబ్ నైపుణ్యం తమకు ఎంతగానో ఉపకరిస్తుందని లోకేశ్ పేర్కొన్నారు.డాక్యుమెంట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, పబ్లిక్ సర్వీస్‌లను క్రమబద్ధీకరించడం, ప్రభుత్వ ప్రక్రియలను మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి, స్మార్ట్ గవర్నెన్స్, ఏఐ-డ్రివెన్ సొల్యూషన్స్ అమల్లో ఏపీ సర్కార్‌తో కలసి పనిచేయాలని లోకేశ్ కోరారు. ప్రభుత్వం, పరిశ్రమల వినియోగానికి సంబంధించి క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి, ప్రభుత్వ కార్యకలాపాలు, పౌరసేవల్లో క్లౌడ్ ఇంటిగ్రేషన్‌కు అడోబ్ భాగస్వామ్యం వహించే అంశాన్ని పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ సేవలు, స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌ల్లో అడోబ్ ఏఐ ఆధారిత సేవలు, సృజనాత్మకత, డిజిటల్ అనుభవం ఏపీకి ఉపయోగపడతాయన్నారు. పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు, స్టార్టప్‌లకు అడోబ్ యొక్క సృజనాత్మక సాధనాలు ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివృద్ధికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.



ప్రజాభూమి



## ఈవీఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డా.నిధి మీనా

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



గొల్లపూడి మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎం లను భద్రపరిచిన గోదాముకు మంగళవారం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా సాధారణ తనిఖీలలో భాగంగా పరిశీలించారు. ఈవీయంలను భద్రపరిచిన జిల్లా ఎలక్షన్ గోడౌన్ కు వేసిన సీల్డ్ లను, ఈవీఎంల రక్షణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను, సిసి కెమెరాల నిఘా ను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వివి ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను ఎన్నికల సంఘానికి పంపవలసి ఉంటుందన్నారు. ఈవీఎం గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ నిర్వహించారు.తనిఖీలో డిఆర్ఓ వి.శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ డిటి మధుబాబు, అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## నేషనల్ న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ కొయిలాడ పరశురాం గౌరవ డాక్టరేట్

ప్రజా భూమి గాజువాక




అవినీతి అక్రమాలపై అక్షరాలను ఆయుధాలుగా సందిస్తూ 18 ఏళ్ల పాటు పాత్రికేయునిగా అందించిన విశేష సేవలకు సత్కారంగా హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో డాక్టర్ చిన్నారావు వెల్ఫేర్ సొసైటీ & చారిటబుల్ సేవా ట్రస్టు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అంతర్జాతీయ గ్లోబల్ శాంతి విశ్వవిద్యాలయం నుంచి నేషనల్ న్యూస్ ఎక్స్ ప్రెస్ ఎడిటర్ కొయిలాడ పరశురాం గౌరవ డాక్టరేట్ అందుకోవటం జరిగింది...

## బాణాసంచా దుకాణాలను ప్రారంభించిన పల్లా

ప్రజా భూమి గాజువాక:



గాజువాక నియోజకవర్గం వుడా ఆదర్శ మైదానంలో దీపావళి పురస్కరించుకొని స్థానిక వ్యాపారులు ఏర్పాటు చేసిన తాత్కాలిక బాణసంచా దుకాణ సముదాయాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు పల్లా శ్రీనివాస్ ప్రారంభించరు ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ స్టాల్ నిర్వాహకులు తగిన భద్రతతో బాణసంచా సామగ్రిని విక్రయించాలని, లభేపక్ష లేకుండా తక్కువ ధరలకే ప్రజలకీ అందించాలని కోరారు, రాష్ట్ర ప్రజలందరికి దీపావళి శుభాకాంక్షలు తెలియచేసారు .. ఈ కార్యక్రమంలో గాజువాక టీడీపీ సమానవ్యకర్త ప్రసాదుల శ్రీనివాస్ , కార్పొరేటర్లు గంధం శ్రీనివాస్ , పల్లా శ్రీనివాస్ , భూపతి సుజాత , బలగ బాలు నాయుడు , గోమాడ వాసు , ఉగ్రం ,%ని% శ్రీనివాస్, రాజారావు , చందు ,నెహ్రు తదితరులు పాల్గొన్నారు...

## మంత్రి బండి సంజయ్ తో 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు భేటీ

ప్రజా భూమి గాజువాక:



విశాఖ నగరంలో పలు కార్యక్రమాలో పాల్గొనేందుకు విశాఖ విచ్చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ను మంగళవారం జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా 48వ కొండ వాలు ప్రాంత అభివృద్ధికై పలు విషయాలు చర్చించారు. వార్డు అభివృద్ధికి సహకరించేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా మాజీ ఎమ్మెల్సీ మాధవ్,బీజేపీ జిల్లా అధ్యక్షులు మేడపాటి రవీంద్ర కూడా ఉన్నారు

## జీలుగుమిల్లి మండలం జనసేన పార్టీ మండల అధ్యక్షులు పసుపులేటి రాము పుట్టినరోజు వేడుక..



ప్రజాభూమి, జీలుగుమిల్లి

జీలుగుమిల్లి జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము పుట్టిన రోజు వేడుక కార్యక్రమంలో భాగంగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు , జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ , చిర్రి కృష్ణ పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసారు..ఈ వేడుకలో కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి టీ నరసాపురం మండల అధ్యక్షులు అడపా నాగరాజు , బుట్టాయిగూడెం మండల అధ్యక్షులు మెట్ట బుచ్చిరాజు ,సత్యనారాయణ రాజు ,నాలి శ్రీను గారు,రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు,స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు..పుట్టినరోజు సందర్భంగా నియోజకవర్గంలోని కూటమి మండల అధ్యక్షులు,నాయకులు కార్యకర్తలు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉచిత వంటగ్యాస్ తో.... పేదల ఇళ్లకు ముందే దీపావళి.

### మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబు: పర్వత సురేష్

ప్రజా భూమి శంఖవరం :



కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేసేందుకు నేటి నుంచి సిద్ధం అయిందని, ఉచిత వంట గ్యాస్ తో.... పేదల ఇళ్లకు ముందే దీపావళి పండుగ వచ్చిందని ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత పర్వత సురేష్ అన్నారు. టిడిపి తోనే మహిళాభివృద్ధి సాధ్యమని, మహిళలు ఆర్థికంగా స్థిరపడితే ఆ కుటుంబం అన్ని విధాల ప్రగతి సాధిస్తుందన్న ఆలోచనతోనే సీఎం చంద్రబాబు మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం ఇస్తున్నారన్నారు. నేటి నుంచి ఉచిత గ్యాస్ సిలిండర్ పథకానికి నమోదు చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, ఉచిత సిలిండర్ పొందడానికి వచ్చే ఏడాది మార్చి 25 వరకు నమోదు చేసుకునే అవకాశం ఉందని, తెల్ల రేషన్ కార్డు ఉండి ఆధార్ తో అనుసంధానం అయిన వారికి ఈ పథకం వర్తిస్తుందని, నాలుగు నెలలకు ఒకసారి ఉచిత సిలిండర్ అందుతుందని పర్వత సురేష్ తెలిపారు.

## 2047 కల్లా ప్రపంచంలోనే భారతదేశాన్ని శక్తివంతమైన ఆర్థిక దేశంగా ప్రధాని మోదీ తీర్చిదిద్దారు :

### ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ :

విద్య, వైద్య, పారిశ్రామిక రంగాలతో పాటు ముఖ్యంగా డిఫెన్స్ రంగంలో మన దేశం మరింత ధృడంగా ప్రధాన మంత్రి మోదీ నాయకత్వంలో కానుంది. వికసిత్ భారత్ అనే నినాదంతో దేశాన్ని ముందుకు తీసుకువెళ్లి ప్రపంచంలో అగ్రగామి ఆర్థిక శక్తి చేయాలనే తలంపు ప్రధానమంత్రి మోదీ ఎన్నో కార్యక్రమాలు యువత కోసం ప్రవేశపెట్టారు. ప్రపం చంలో భారతదేశాన్ని 2047 కల్లా ఒక శక్తివంతమైన ఆర్థిక దేశం ప్రధాన మంత్రి మోదీ తీర్చిదిద్దుతారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. రైల్వే ఆడిటోరియంలో పోస్టల్ సర్కిల్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన (పి.ఎం .ఆర్.వై) ప్రధాన మంత్రి రోజ్ గార్ మేళా (ట్రాంచ్ -1 (ఫేస్ -ll) కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఎమ్మెల్యే బొండా ఉమా మహేశ్వర రావుతో ఎంపీ కేశినేని శివనాథ్ కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ గవర్నమెంట్ ఉద్యోగాలు సాధించిన మొత్తం 185 మందికి నియామక పత్రాలు ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే బోండా ఇవ్వటం జరిగింది. విజయవాడ పరిధిలో 151 మంది పోస్టల్ డిపార్ట్మెంట్, రైల్వే స్ నుండి 10 మంది,స్కూల్ అఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ 15 మంది , ఎఫ్.సి.ఐ నుండి 6 గురు, ఐ.వో.బి నుండి 3 గురికి నియకపత్రాలు అందించటం జరిగింది. నియామక పత్రాలు అందుకున్న ఉద్యోగస్తులకి ఎంపి కేశినేని




శివనాథ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో దేశం నిత్యావసర వస్తువులు ఎగుమతి చేసే స్థాయికి భారత్ దేశం ఎదిగింది.. శక్తివంతమైన భారత దేశ నిర్మాణం కోసం రోజ్ గార్ మేళాలో అపాయింట్ మెంట్ లెటర్స్ పొందినవాళ్లు పనిచేయాలని పిలుపునిచ్చారు . ప్రధాని నరేంద్ర మోడీ యువ భారత్ చెయ్యటం లో ఎమ్.ఎస్.ఎమ్.ఈ , రోజ్ గార్ మేళా, సిల్క్ డెవలప్మెంట్ ఆఫ్ ఇండియా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఇక వడోదరా టాటా వారి ఆధ్వర్యంలో ఎయిర్ క్రాఫ్ట్ యూనిట్ ను ప్రారంభించటం జరిందని తెలిపారు. తప్పకుండా 2047 లో ప్రపంచ దేశలలో మన దేశం ఆర్థిక దేశం గా ప్రధాన మంత్రి మోదీ నాయకత్వం లో అవుతుందన్నారు..దేశ వ్యాప్తంగా 40 ప్రాంతాల్లో రోజ్ గార్ మేళా ద్వారా 51 వేల మందికి అపాయింట్మెంట్ లెటర్స్ అందజేయటం జరిగిందని తెలిపారు. రోజ్ గార్ మేళాలో నియమాక పత్రాలు అందుకుంటున్న ఉద్యోగులు చాలా అదృష్ట వంతులు..వీరికి సిల్క్ డెవలప్ మెంట్ ఇండియా ద్వారా శిక్షణ పొందుతారని తెలిపారు. కర్మయోగి ప్రారంభ కింద 1400 కోర్సులు శిక్షణ తీసుకుంటారన్నారు.గతంలో ఉద్యోగంలో చేరే వారికి ఇలాంటి శిక్షణ వుండేది కాదు. శిక్షణ లో మీరు సాంకేతికంగా కూడా నైపుణ్యం సాధించి దేశాభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజలు కట్టే ట్యాక్స్ తోనే మనం జీతాలు తీసుకుంటున్నాం మన జీవితాలు వాళ్లు కట్టే ట్యాక్స్ మీదే ఆధాపడి వున్నాయి..అందరూ ప్రజా సేవలో నిమగ్నమై వుండాలి.అనంతరం ఎమ్మెల్యే బొండా మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో దేశంలో పలు రంగాలు ధృఢంగా అవుతున్నాయన్నారు. ఎమ్.ఎస్.ఎమ్.ఈ, రోజ్ గార్ మేళా కార్యక్రమాలతో యువతకు విరివిగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. దేశ వ్యాప్తంగా ఒకే రోజు 51 వేల మందికి ఉద్యోగాల నియామక పత్రాలు ఇవ్వటం ఎప్పుడు చూడలేదని..ఇదొక రికార్డ్ అని చరిత్రలో నిలిచిపోతుందన్నారు. నియామక పత్రాలు అందుకున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ రీజనల్ పోస్ట్ మాస్టర్ జనరల్ దేవి రెడ్డి శ్రీధర్ మూర్తి, ఆంధ్రప్రదేశ్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కె.ప్రకాష్, రైల్వే డి.ఆర్.ఎం నరేంద్ర ఆనందరావు పాటిల్ , బి.ఎస్.ఎన్.ఎల్ మేనేజర్ ఎం. శేషాచలం పాల్గొన్నారు.

## రసాభసగా మారిన ఏలేశ్వరం నగర పంచాయతీ సర్వసభ్య సమావేశం

### కమీషనర్ తీరుపై మండిపడ్డ వైసిపి కౌన్సిలర్లు

### మా వార్డులో మాకు తెలియకుండా ఎజెండా రూపొందించడం ఏంటని నిలదీత





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

స్థానిక ప్రజాప్రతినిధులు తెలియకుండా నగర పంచాయతీ కమిషనర్ ఎం సత్యనారాయణ నిర్వహించే తీర్మానాలపై వైసిపి కౌన్సిలర్లు ఏకగ్రీవంగా వ్యతిరేకించారు. ఏలేశ్వరం నగర పంచాయితీ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య అధ్యక్షతన కమీషనర్ ఎం.సత్యనారాయణ మంగళవారం నిర్వహించారు. ఏలేశ్వరం నగర్ పంచాయతీ లో ఉన్న 20 వార్డులలో కేవలం ఒక్క వార్డు మాత్రమే టిడిపి కి ఉండేది. అలాగే కాంగ్రెస్ పార్టీకి ఒక్క కౌన్సిలర్ నెంబర్ గా ఉండేవారు. అయితే రాను రాను ప్రభుత్వం మారుతున్న దశలో కొంతమంది, ప్రభుత్వం మారిన తర్వాత మరి కొంతమంది తెలుగుదేశం పార్టీలో చేరడంతో ఈ నగర పంచాయతీలో ప్రతిపక్ష స్థానంలో వైఎస్ఆర్సిపి తరపున కొంతమంది కౌన్సిలర్ మాత్రమే మిగిలారు. ఈ నేపథ్యంలో ప్రతి నెల జరిగే సాధారణ సమావేశం అక్టోబర్ మాసంతమైన 29 వ తేదీన సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా అజెండా అంశాలను కౌన్సిలర్లకు తెలియపరచకుండా కేవలం తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లతో కుమ్మక్కై కమిషనర్ సత్యనారాయణ అజెండా అంశాలను సమావేశములో ప్రవేశపెట్టడంతో అధికార ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్ల మధ్య వాద ప్రతిపాదనలు నెలకొన్నాయి. ఈ సమావేశంలో కమీషనర్ సత్యనారాయణ ఏకపక్ష ధోరణి పై పలువురు కౌన్సిలర్లు మండి పడ్డారు.నగర పంచాయతీలో ప్రతిపక్ష కౌన్సిలర్లుకు తెలియకుండా నూతన కమిషనర్ సత్యనారాయణ టిడిపి ఇన్చార్జిలతో కుమ్మకై ప్రత్యేక ఎజెండాలు రూపొందిస్తున్నారని వైసిపి కౌన్సిలర్ బదిరెడ్డి గోవింద్ బాబు తీవ్రంగా ఆరోపించారు.సభ్యులమైన మాకు ఏ విధమైన సమాచారం లేకుండా కమిషనర్ ఎం. సత్యనారాయణ వ్యవహరిస్తున్న తీరుకు నిరసనగా ఎజెండాలోని అన్ని అంశాలను తిరస్కరించామని బాహాటంగా ఆయన వెల్లడించారు.ఈ క్రమంలో అధికార పార్టీలో చేరిన నగర పంచాయతీ చైర్పర్సన్ భర్త అయినా అలమండ చలమయ్య ప్రతిపక్ష నేతలైన బదిరెడ్డి గోవింద్ బాబు మధ్య వాగ్వివాదం నెలకొంది .ఈ సందర్భంగా ప్రతిపక్ష పార్టీ అయినా వైసీపీకి చెందిన కౌన్సిలర్ బదిరెడ్డి గోవిందు బాబు మాట్లాడుతూ నగర పంచాయతీలో అభివృద్ధికి మేము ఎప్పుడూ తాము వ్యతిరేకం కాదని,కేవలం కౌన్సిల్ సభ్యులైన తమకు సమాచారం తెలియకుండా టిడిపి ఇన్చార్జితో ఎజెండా రూపొందించడం పై కేవలం కమీషనర్ సత్యనారాయణ తీరుకి నీరసంగా ఎజెండాలో అంశాలు తిరస్కరించడం జరిగిందని అన్నారు .ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ శిడగం త్రివేణి,కౌన్సిలర్లు సుంకర హైమావతి,దలే కిషోర్,సామంతుల హైమావతి, బదిరెడ్డి వెంకట రమణమ్మ,వాగు బలరాం పాల్గొన్నారు.

## నిబంధనలకు వ్యతిరేకంగా దీపావళి సామాన్లు అమ్మకం మామూలు మత్తులో అధికారులు.

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో దీపావళిని పురస్కరించుకుని నిబంధనలకు వ్యతిరేకంగా దీపావళి సామాన్లు అమ్మకం దీనిపై శోధించుతున్న అధికారులు. మామూలు ఇస్తే చూసి చూడనట్టు వెళ్లిపోతారని ప్రజలు అంటున్నారు. కనీసం దీపావళి సామాన్లు అమ్మాలంటే ఐరన్ రాడ్లతో రేకుల్ షెడ్ వెయ్యాలి దానికి చుట్టూరు రేకులు కట్టాలి అక్కడ డ్రమ్ము ఫైర్ స్టేషన్ కి సంబంధించి మెటీరియల్ పెట్టాలి. రెవెన్యూ డిపార్ట్మెంట్ చెక్ చేయాలి అప్పుడు వాళ్లకు పర్మిషన్ ఇవ్వాలి కానీ అలా జరగలేదు. నిబంధనలకు వ్యతిరేకంగా ప్లాస్టిక్ కవర్లతో ప్లాస్టిక్ రేకులతో దీపావళి సామాన్లు అమ్ముకోవడం జరుగుతుంది.దీపావళి షాపులు అమ్మకాలు జరిగినప్పుడు జరగరాని ప్రమాదం జరిగితే దీనికి ఏ అధికారులు బాధ్యులు వహిస్తారు. ప్రతి సంవత్సరం దీపావళి సామాన్లు అమ్మాలంటే షాపు పెట్టాలన్న మున్సిపల్ పర్మిషన్ కావాలి. కానీ ఈసారి అలా జరగలేదు మున్సిపాలిటీని పంచాయతీకి సరిహద్దులో ఉందని మున్సిపాలిటీలో ఓ కీలక అధికారి చూచులు సలహాలతో పంచాయతీ పర్మిషన్ ఇప్పించారు .పిఠాపురం మున్సిపల్ లోఉన్న ఒక అధికారి. దీపావళి సామాన్లు అమ్ముకునే వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వాళ్లు మాత్రం ఈరోజు పిఠాపురం రెవెన్యూ డిపార్ట్మెంట్ గాని పోలీస్ డిపార్ట్మెంట్ గాని ఫైర్ స్టేషన్ డిపార్ట్మెంట్ గాని చూసి ఉన్నట్టు ఎవరు ఇస్తున్నారు అని మామూలు మత్తులో ములుగుతున్న అధికారులు అంటున్నారు ప్రజలు దీపావళి సామాన్లకి షాపు పెట్టడానికాని పిఠాపురం పట్టణంలో ఆ పేపర్ కాదు ఆ ఛానల్ కాదు అందరూ సమానంగా పంచుకోవాలి. పిఠాపురం మున్సిపల్ కౌన్సిలర్ రెండో వార్డు సోమ రైతు



లలితాదేవి ఈరోజు మున్సిపల్ కమిషనర్ కే కనకారావుకి పిఠాపురం రెవెన్యూ డిపార్ట్మెంట్ ఎమ్మార్వో కి లిఖితపూర్వకంగా లలితాదేవి మున్సిపల్ 30 వార్డులు కౌన్సిలర్లు లెటర్ ఇవ్వడం జరిగింది. దీపావళి సందర్భంగా దీపావళి టపాసులు షాపులు షాపు ఓనర్స్ ఎవరైతే ఉన్నారో వారు దీపావళి సామాన్లు అపార్ట్మెంట్స్ వారు ప్రాంగణంలో సదర షాపులు దుకాణములు పెట్టియున్నారు. అపార్ట్మెంట్స్ ఫ్లాట్స్ ఓనర్స్ అనుమతులు తీసుకోకుండగా నిబంధనలకు లోబడి షాపులు పెట్టి ఉన్నారు పిఠాపురం పట్నం ప్రజలకు దీపావళి సామాన్ల వల్ల ప్రాణప్రాయంగా ఉండును కావున సదరు దీపావళి టపాసులను ఊరుకు దూరంగానూ షాపులు పెట్టుకోవాలని. కానీ దీపావళి షాపు యజమానులు మాత్రం మరియు అధికారులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు.

## మెగాస్టార్ చిరంజీవికి మల్లాడి అభినందనలు



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

ప్రముఖ సినీనటుడు, పద్మవిభూషణ్ చిరంజీవిని జనసేన నాయకులు, మల్లాడి రామారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మల్లాడి రాజేంద్రప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. అక్కినేని ఇంటర్నేషనల్ ఫౌండేషన్ సంస్థ 2024 సంవత్సరానికి సంబంధించి అక్కినేని నాగేశ్వరరావు జాతీయ అవార్డుకు మెగాస్టార్ చిరంజీవి ఎంపికయ్యారు. హైదరాబాద్ లో జరిగిన ఈ అవార్డు కార్యక్రమానికి బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ ముఖ్య అతిధిగా పాల్గొనగా, కాకినాడ సిటీకి చెందిన మల్లాడి రాజేంద్రప్రసాద్ కు ప్రత్యేక ఆహ్వానం అందింది. అవార్డు ప్రదానోత్సవ అనంతరం చిరంజీవికి శుభాకాంక్షలు తెలియజేసి మల్లాడి తమ ట్రస్టు ద్వారా కాకినాడ జిల్లాలోని కూటమి నాయకులకు కార్యకర్తలకు విద్య, వైద్య పరంగా చేపడుతున్న కార్యక్రమాలను వివరించగా, ప్రజలకు మరింత సేవ చేయాలని చిరంజీవి సూచించారు.

## నేవీని వ్యతిరేకిద్దాం గ్రామ సమస్యలు పరిష్కరిద్దాం
### సిపిఎం గ్రామ శాఖలు తీర్మానం

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీడిమల్లి మండల కేంద్రంలో హాని ఉంటే దావీని వ్యతిరేకించుట పాటు స్థానిక సమస్యల పరిష్కారం కోసం రానున్న కాలంలో విస్తృత పోరాటాలు నిర్వహించాలని సిపిఎం జీలుగుమిల్లి గ్రామ మహాసభలు తీర్మానించింది. మంగళ వారం స్థానిక పార్టీ కార్యాలయంలో జీలుగుమిల్లి భగత్ సింగ్ కాలన సిపిఎం శేఖర్ మహాసభలు నిర్వహించారు. మహాసభకు సిహెచ్ కొండల రావు వెంకటలక్ష్మి అధ్యక్షురకంగా వ్యవహరించారు . మహాసభ కార్యదర్శి నేలటూరి అప్పారావు భగత్ సింగ్ కాలనీ కార్యదర్శి దాసరి వెంకటలక్ష్మి మహాసభకుపార్టీ మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు మండల కార్యదర్శి వర్గ సభ్యులు సిరి బత్తుల సీతారామయ్య మాట్లాడుతూ వంకవారిగూడెం పంచాయతీ పరిధిలో ప్రభుత్వం పెట్టాలని చూసే నావి ఆయుధ కేంద్రం నిర్మాణం మండల అన్ని ప్రాంతాల ప్రజలపై నష్టం ఉంటుందని ఆయన అన్నారు. వంక వారి గూడెం గ్రామసభ వ్యతిరేకించినట్లు ఈ ప్రాంతాల నుంచి తరలించాలని ఆయన కేంద్ర నేవీ ఆయుధ కేంద్రాన్నిరాష్ట్ర ప్రభుత్వాన్ని ఇక్కడ నుండి తరలించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పోలవరం చింతలపూడి ప్రాజెక్టు నిర్వాసితులు తరలించటం వల్ల ఇబ్బందులు పడుతున్నామని మరల నావి ఆయుధ కేంద్రం పెడితే ఈ ప్రాంత ప్రజలు అన్ని విధాల తీవ్ర నష్టం జరుగుతుందని ఆయన అన్నారు. కేంద్రంలో ఇటువంటి మంజూరైన సిసి రోడ్లలో తీవ్ర వివక్షం చోటుచేసుకుందన్నారు. మండల కేంద్రానికి సుమారు కోటి రూపాయలు కేటాయించినప్పటికీ భగత్ సింగ్ కాలనీ అంబేద్కర్ కాలనీలకు ఒక్క రూపాయి కూడా కేటాయించకపోవడం అన్యాయం అన్నారు . రానున్న రోజుల్లో పంచాయతీ పరిధిలో డ్రైనేజీలు రోడ్లు ఇళ్ల స్థలాల సమస్య పై పోరాటం ఉదృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సిహెచ్ కొండలరావు , వెంకటలక్ష్మి , నిర్మల, కన్నమ్మ , షర్మిల, సూర్యకుమారి, రామకృష్ణ ,ఆటపాటి రమేష్, వాసబత్తుల రమణమూర్తి పాల్గొన్నారు.

## వడ్లపల్లి గ్రామంలోని పేకాట స్థావరంపై పోలీసులు దాడి
### 58,495 రూపాయలు స్వాధీనం
### 9 మంది పై కేసులు నమోదు 9 మోటార్ సైకిల్స్ స్వాధీనం.

ప్రజా భూమి, కామవరపుకోట



జంగారెడ్డిగూడెం డిఎస్పి యు రవిచంద్ర యొక్క ఆదేశాలపై జంగారెడ్డిగూడెం ఇన్స్పెక్టర్ కృష్ణ బాబు యొక్క ఆధ్వర్యంలో తడికలపూడి ఎస్సై చెన్నారావు కి రాబడిన సమాచారం మేరకు కామవరపుకోట మండలం వడ్లపల్లి గ్రామంలో పేకాట స్థావరంపై ఎస్సై మరియు వారి యొక్క సిబ్బందితో దాడులు నిర్వహించి తొమ్మిది మందిని అదుపు లోనికి తీసుకుని వారి వద్ద నుండి 58,450 రూ.లను ఏడు మోటర్ సైకిల్ లను స్వాధీనం చేసుకొని సదరు 9మంది పై తడికలపూడి పోలీస్స్టేషన్లో కేసు నమోదు చేసినట్లుగా తడికలపూడి ఎస్సై చెన్నారావు చెప్పారు. ఈ సందర్భంగా తడికలపూడి ఎస్సై మాట్లాడుతూ పాల్పడుతూ పేద ప్రజలను ఆర్థిక ఇబ్బందులు కలగజేసే పేకాట కోడిపందాలు నిర్వహిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎవరైనా కోడిపందాలు పేకాట లు నిర్వహిస్తే సదరు సమాచారాన్ని డయల్ 112 కు గాని లేదా 9440796678 కు సమాచారం తెలియజేసిన వెంటనే సదరు అసాంఘిక కార్యకలాపాల నిర్వాహకులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. సమాచారం అందించిన వారి యొక్క వివరాలను గోపిగా ఉంచుతామని ఈ సందర్భంగా తడికలపూడి ఎస్సై చెన్నారావు తెలియ చేసినారు. వీరిని చింతలపూడి కోర్టుకు తరలించినట్లు చెప్పారు.

## బాలికలు ఆరోగ్యంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి
### ప్రధానోపాధ్యాయులు భీమరాజు

ప్రజాభూమి, కామవరపుకోట



ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికంపాడు నందు ప్రముఖ కోకో లైఫ్ కంపెనీ ఏలూరు వారు కిషోర బాలికల ఆరోగ్య అవగాహనా సదస్సు కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. భీమరాజు మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం ఎదుగుతున్న బాలికలకు సంపూర్ణ పోషకాలు ఉన్న పదార్థాలు తినాలని తెల్పినారు. స్కౌట్ మరియు తెలుగు ఉపాధ్యాయులు బిరుదుగడ్డ నాగేశ్వరరావు మాట్లాడుతూ బాలికల దశలో వచ్చే మార్పులకు అనుగుణంగా ఆహారం తీసుకోవాలి, జంక్ ఫుడ్స్ జోలికి వెళ్ళకూడదు, రంగులతో కూడిన ఆహారం తీసుకోవద్దని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కోకో లైఫ్ కంపెనీ ప్రతినిధి రాజేష్ మాట్లాడుతూ ఎదుగుతున్న వయస్సులో సరైన ఆహారం తీసుకోక పోతే భావితరం నష్ట పోతుందని తెలిపారు. ఉపాధ్యాయులు రాములు, నల్లమోతుల సత్యన్నారాయణ బాలాచలం పాల్గొన్నారు.

## అస్సాగోను రాజకీయం చేయొద్దు
### ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది
### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ...

ప్రజా భూమి జగ్గంపేట

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గుమ్మళ్ల దొడ్డి అస్సాగో ఫ్యాక్టరీని రాజకీయం చేయొద్దని ఎమ్మెల్యే నెహ్రూ అన్నారు. స్థానిక ప్రజల ఆవేదన మేరకు శాసనసభ్యుని హెూదాలో కూటమి నాయకులను ఫ్యాక్టరీలోనికి తీసుకెళ్లడం జరిగిందని, ప్రజలకు ఉన్నటువంటి ఇబ్బందులను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి షరతులు విధించడం జరిగిందని తెలిపారు. ఆ తర్వాత మాజీ జడ్పీ చైర్మన్ నవీన్ కుమార్ ఫ్యాక్టరీ సందర్శించి అన్ని రాజకీయ పార్టీలతో ఒక కమిటీగా ఏర్పాటు చేయబోయే తరుణంలో కొంతమంది సొంత ఎజెండా కోసం నిరాహార దీక్షలకు దిగడం సమస్యను పక్కదోవ పట్టించడమేనని ఆయన తెలిపారు. అభివృద్ధి పరంగా మెట్ట ప్రాంతం వెనుకబడి ఉందని, ఇప్పుడు పుష్కలంగా నీరు ఉండడంతో ఇప్పుడిప్పుడే పంటలకు అనువుగా మారిందని, సంపూర్ణ అభివృద్ధికి పారిశ్రామికరణ ఎంతో అవసరమన్నారు. మల్లిశాల గ్రామంలో 225 ఎకరాలతో పారిశ్రామిక కారిడార్ కు ముఖ్యమంత్రి చేతుల మీదుగా త్వరలో ప్రారంభం కాబోతుందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి కోసం అహర్నిశలు ఈ ప్రభుత్వం శ్రమిస్తుందని తెలిపారు. స్థానిక ప్రజల ఆందోళన ఆవేదనను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



## జీలుగుమిల్లి మండలంలో స్మార్ట్ మీటర్ బిగింపు ఏర్పాట్లు!

### ప్రజల పరిస్థితి హరిలో రంగ హరి!
### ఒడి ఒడిగా ప్రభుత్వ ఆఫీసులో బిగింపు!

ప్రజా భూమి, జీలుగుమిల్లి

రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీట్లను చాప కింద నీరుల ముందుగా ప్రభుత్వా కార్యాలయాలలోనూ వాటి అనుబంధంగా ఉన్న కార్యాలయాల్లోనూ ఆగమేఘాల మీద మీటర్లు బిగిస్తున్నారు. జీలుగుమిల్లి మండలంలోని ఇప్పటికే పలు ప్రభుత్వ కార్యాలయాలలో ఈ బిగింపులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ కార్యాలయంలో అధికారిని ప్రశ్నించగా "ప్రజా భూమి" కీ ఇది మాకు ఏ విధమైన సంబంధం లేదని జిల్లా అధికారులే అక్కడే కడతారని వారు చెప్పారు. ఒకవేళ అక్కడ అధికారులు కట్టకపోతే కార్యాలయాలలో చీకట్లో కమ్ముకో నున్నాయి. ప్రస్తుతం ఏ కార్యాలయంలో చూసిన పరికరాలు మొత్తం విద్యుత్ తోనే అనుసంధానంగా ఉన్నాయి ఒకవేళ ఇన్వెటర్ ఉన్న అవి ఎంతసేపు పనిచేస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. ఏది ఏమైనా సామాన్యులకు ఇది గుదిబండ కానుంది. ఒకప్పుడు ఈ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించి



ఇప్పుడు చాప కింద నీరుల బిగించడం ఎంతవరకు సబబు అని ప్రజల ప్రశ్నించుకునే పరిస్థితి నెలకొంది.

ఏపీ లో స్మార్ట్ మీటర్లు. ఈసారి మీటర్ కి రీఛార్జ్ చేసుకోవాల్సిందే రాష్ట్రంలో మొదటి స్మార్ట్ మీటర్ విశాఖలో ఏర్పాటు తరువాత రాష్ట్రము మొత్తం అమలులో అన్నారు కానీ రాష్ట్ర మొత్తం బిగింపులు జరుగుతున్నాయి.

డబ్బులుంటేనే ఇక ఇంట్లో వెలుగులు, లేదంటే చీకట్లు .రీఛార్జ్ చేయకపోతే చీకట్లోనే మగ్గిపోవాలి.రాష్ట్రంలో మొదటి స్మార్ట్ మీటర్‌ను తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, విశాఖ ప్రజారోగ్య శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఏర్పాటు చేసింది.ఈ స్మార్ట్ మీటర్లను తొలుత ప్రభుత్వం కార్యాలయాల్లో ఏర్పాటు చేసి ఆ తర్వాత గృహాలకు ఏర్పాటు చేస్తారు.ఈ మీటర్ కు మనం ముందుగానే రీఛార్జి చేసుకోవాలి, అందులో బ్యాలెన్స్ ఉన్నత వరకు ఈ స్మార్ట్ మీటర్ నుండి కరెంట్ మన ఇంటికి వస్తుంది తరువాత నిర్దాక్షిణ్యంగా కట్ అయిపోతుంది (మొబైల్ రీచార్జ్ మరియు డిస్ టీవీ లాగా)విద్యుత్ ఎంత వినియోగించింది వీటి ద్వారా ఎప్పుడైనా తెలుసుకోవచ్చు ఆన్‌లైన్‌లో రీడింగ్ తీసుకునే అవకాశం వీటి ద్వారా ఉంటుంది.ఫోన్లో మనం రీఛార్జ్ చేసుకున్నట్టే విద్యుత్తు కూడా రీఛార్జ్ చేసుకున్న ఎంత రీఛార్జ్ అవుతుందో ఎంత పోతుందో అయోమయం జగన్నాథంగా ఏర్పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే చిన్న పెద్ద తేడా లేకుండా ఫోన్లలో రీఛార్జ్తో తీవ్ర అవస్థలు పడుతున్న ప్రజానీకానికి గోరు జుట్టుపై రోకలిపోటుగా విద్యుత్ స్మార్ట్ మీటర్లు తల పగలగొట్ట నున్నాయి. ఎన్నికల ముందు విద్యు త్ స్మార్ట్ మీటర్ లను వ్యతిరేకించిన కూటమి పార్టీలు అవి ఆదాని కంపెనివి కాబట్టి యుద్ధ ప్రాతిపదికన మీటర్ల బిగించడానికి సిద్ధమవుతున్నది . ఇకనుంచి కరెంటు కావాలంటే ఫోన్ లాగా రీఛార్జి ముందే చేసుకోవాలి. లేదంటే హరిలో రంగ హరి.

## పోలవరం నియోజకవర్గంలోని ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు సమస్యలు పరిష్కరించాలి

### ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆధ్వర్యంలో ఆర్ అండ్ ఆర్ కమిషనర్ నీ కలిసిన జనసేన, బీజేపీ, సీపీఐ, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు

ప్రజా భూమి, వేలూరుపాడు

విజయవాడలోని పోలవరం ఆర్ అండ్ ఆర్ కమిషనర్ అయిన రాంసుందర్ రెడ్డి ఐఏఎస్ నీ పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మరియు వేలేరుపాడు జనసేన, బీజేపీ,సీపీఐ, సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా నాయకులు నేడు కలవడం జరిగింది.ఈ సందర్భంగా ఆయనకు వేలేరుపాడు మండలంలో పోలవరం ప్రాజెక్టు సమస్యలపై మెమొరాండం ఇవ్వడం జరిగింది.ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం ఉన్న సొంత ఇంటిని, పాడిపంటలను, సేద్యం చేసే భూమిని, ఉండే ఊరిని ఇలా సర్వస్యం త్యాగం చేస్తే ఈ రోజు సర్వేల పేరుతో న్యాయ పరంగా రావలసిన ప్యాకేజీలు రాకుండా పేర్లు తొలగిస్తున్నారు.తట్కూరుగోమ్ము గ్రామ పంచాయితీ లోని జగన్నాథపురం గ్రామం లో 2017లోనే సర్వే చేసి డాక్యుమెంటేషన్ చేసి 2019 లో గ్రామ సభ పెట్టి 335



ఇండ్లకు( కట్టడంలకు) అవార్డు పాస్ చేసి యాజమానుల దగ్గర సంతకాలు తీసుకున్నారు. అయిననూ ది.24-10-24న ఎస్ డి సి ఏలూరు వారు విడుదల చేసిన పిడిఎఫ్ లో 140 ఇండ్లను తొలగించి నిర్వాసితులకు తీరని అన్యాయం చేశారని తెలియజేసారు .

"సమస్యలు పరిష్కరించాలంటూ మెమోరాండం అందజేత"

1. జగన్నాథపురంలో రిజెక్ట్ చేసిన140 ఇండ్లను మళ్ళీ ఆమోదం తెలిపి అవార్డు పాస్ చెయ్యాలి
2. మండలం లో ప్రతీ గ్రామ సచివాలయం లో అవార్డు పాస్ చేసిన లిస్టును అందుబాటులో పెట్టాలి .3. ఇంటివిలువలు తక్కువ పడ్డాయని 2019లోదరఖాస్తు పెట్టిన ప్రతీ ఒక్కరి దరఖాస్తు పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.. గిరిజనులకు భూమికి బదులు భూమి ఇచ్చిన పొలాల్లో ఇరిగేషన్ శాఖ వారు సరిహద్దులు నిర్ణయించకపోవడం వలన వందల ఎకరాలు భూమి కలిసి ఉండటం వలన గిరిజనులు అందరు తమ పోలలను దళారులకు తక్కువ కౌలుకు ఇచ్చి లక్షల్లో నష్టపోతున్నారు. కావున వారికి సరిహద్దులు నిర్ణయించి ఇవ్వాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కోరారు.దీనికి సానుకూలంగా స్పందించి కలెక్టర్ తో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట వేలేరుపాడు జనసేన మండల అధ్యక్షులు గణేశుల ఆదినారాయణ,బీజేపీ మండల అధ్యక్షులు ములకలపల్లి నరసింహారావు,సీపీఐ మండల కార్యదర్శి బడిశా రాము,సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా జిలుగుమిల్లి మండల కార్యదర్శి కట్టమ్ ముత్యలరావు, జనసేన ప్రధాన కార్యదర్శి కొవ్వాల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఇళ్లపై విద్యుత్ శాఖ అధికారులు దాడులు తగవు

ప్రజాభూమి,బుట్టాయగూడెం



దళితుల ఇళ్లపై విద్యుత్ శాఖ అధికారుల దాడుల్ని ఖండించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ఏలూరు జిల్లా కార్యదర్శి ఫ్రాన్సిస్ అన్నారు. మండలంలోని రెడ్డి గణపవరంలో కెవిపిఎస్, దళిత సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్రాన్సిస్ మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వం డాక్టర్ బాబు జగజీవన్ రావ్ జ్యోతి పథకం ప్రవేశపెట్టిందని అన్నారు. వైసిపి ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా ఎస్సీ ఎస్టీలకు 200 యూనిట్లు ఉచిత కరెంటు జీవో నెంబర్ 91 విడుదల చేసిందని తెలిపారు. అప్పటినుంచి ఎస్సీ ఎస్టీలకు సబ్సిడీ ఉందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి నాలుగు నెలలకు విద్యుత్ అధికారులు దళితుల ఇళ్లపై పడి విద్యుత్ మీటర్లు కట్ చేసి, విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని ఆరోపించారు. రోజువారి కూలితో పూట గడుపుకునే దళిత పేదలు ఒక్కసారిగా వేలాది రూపాయలు విద్యుత్ బిల్లులు ఎలా చెల్లిస్తారని ప్రశ్నించారు. దళితుల విద్యుత్ సబ్సిడీ పైన అధికారులు వెంటనే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని, లేని పక్షంలో దళిత గిరిజన సంఘాలను ఐక్యం చేసి ఉద్యమిస్తామని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో కె.గంగరాజు, సత్యనారాయణ, దుర్గారావు, ఎన్.శ్రీను, పాపమ్మ, ఎ.రాజశేఖర్, కె. వెంకటేశ్వరరావు, తాళ్లూరు వెంకటేశ్వరావు, వెంకటేశ్వరమ్మ, బాధితులు విమల, ఎన్ సీత, బి ప్రశాంతి, రమాదేవి, ఉన్నారు.

## ఆయిల్ ఫామ్ లో సస్యరక్షణ తీసుకువల్సిన యాజమాన్యాలు పద్ధతులపై అవగాహన

ప్రజా భూమి, కామవరపుకోట



పామాయిల్ తోటలలో తీసుకోవలసిన జాగ్రత్తలు సస్యరక్షణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. కామవరపుకోట మండలంలోని తడికలపూడి గ్రామం లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ జాతీయ పరిశోధనా స్థానం పెద్దవేగి శాస్త్రవేత్తల బృందం, ఉద్యాన అధికారి జి.లక్ష్మతి, గోద్రెజ్ కంపెనీ కామవరపుకోట అసిస్టెంట్ మేనేజర్ ఏ ఎస్ కే రాజు కలిసి బొంతు వెంకటేశ్వరరావు, తూతా లక్ష్మణరావు రైతుల ఆయిల్ ఫామ్ తోటలను సమగ్ర పరిశీలన చేసారు. అనంతరం ఆయిల్ పామ్ రైతులతో భేటి అయ్యారు. ఆయిల్ ఫామ్ తోటల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. తెగుళ్ల నివారణకు ఏ విధంగా యాజమాన్య పద్ధతులు చేపట్టాలో తెలియచేసారు డా. జి రవిచంద్రన్, డా. కే మనోరమ, డా. ఏ ఆర్ ఎన్ ఎస్ సుబ్బన్న, డా. పి అనిత శాస్త్రవేత్తలు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటల్లో వచ్చే " గానోడెర్మా", "కాండం తడి కుళ్ళు", "మొవ్వ కుళు ళ్ళ" తెగుళ్లనివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి తోటలను పెంచుకుంటే మంచి ఆదాయం లభిస్తుందని ఉద్యాన అధికారి జి.లక్ష్మతి వివరించారు. పలు గ్రామాలకు చెందిన రైతులు, గ్రామ ఉద్యాన సహాయకులు, గోద్రెజ్ కంపెనీ ఫీల్డ్ సిబ్బంది హాజరయ్యారు.

## పిఠాపురం మున్సిపాలిటీలో విజిలెన్స్ అధికారులు
### అవకతవకలు జరిగిన వర్కులపై ఎంక్వయిరీ చేస్తున్న విజిలెన్స్ అధికారి చంద్రశేఖర్ డి ఈ

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పిఠాపురం మున్సిపాలిటీలో 30 వార్డులకు సంబంధించి సిసి రోడ్లు డ్రైన్లు సంబంధించి వర్కుల విషయంలో అధికారులు చేతు వాటం చూపించారని దానిపై కొంతమంది వ్యక్తులు కంప్లైంట్ పెట్టడంతో విజిలెన్స్ అధికారులు ఈరోజుపిఠాపురం మున్సిపాలిటీ సంబంధించి 30 వార్డులోని కొన్ని వార్డుల్లో విజిలెన్స్ ఎంక్వేరీలు చేయడం జరిగింది. రాజమండ్రివిజిలెన్స్ అధికారి చంద్రశేఖర్ డి ఈ ఆధ్వర్యంలో సిసి రోడ్లు డ్రైన్లు ఎంక్వయిరీ చేయడం జరిగింది.

## పోలవరం నియోజకవర్గంలోని అన్ని మండలాలకు పంచాయతీరాజ్ నిధులు అందజేయాలి
### - శాసనసభ్యులు - బాలరాజు



ప్రజా భూమి, జీలుగుమిల్లి

పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి కమీషనర్ వి ఆర్ కృష్ణ తేజ మైలవరపు ని నేడు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో పోలవరం నియోజకవర్గ పంచాయతీ నిధుల గురించి వారితో చర్చిండం జరిగింది.ప్రతి పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలన్న గొప్ప సంకల్పం తో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నిర్ణయించారాని కమిషన్ తెలియజేయడం జరిగింది.పోలవరం నియోజకవర్గం 7 మండలాల పెద్ద నియోజకవర్గం అని కమిషనర్ కి తెలియజేశారు, నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలియజేశారు.నియోజవర్గానికి సంబంధించిన పంచాయతీరాజ్ నిధులను వీలైనంత త్వరగా విడుదల చేయాలని పంచాయతీరాజ్ కమిషనర్ ని కోరడం జరిగింది.అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సచివాలయం నందు ప్రభుత్వ కార్యదర్శి, సాంఘిక సంక్షేమ శాఖ ఐఏఎస్ కన్నబాబు ని నేడు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మర్యాద పూర్వకంగా కలిసి, ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ శాఖ ఐటీడీఏ కేఆర్ పురం కొరకు ప్రత్యేక నిధులు కేటాయించాలని వారిని కోరారు.

## రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ఐశ్వర్య.
### పిఠాపురం బాక్సర్ కి కాంస్య పథకం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గం రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో పిఠాపురం బాక్సర్ కి కాంస్య పథకం ఈనెల 27నుండి 29 వరకు విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్ 19 స్కూల్ గేమ్స్ బాక్సింగ్ 81 కేజీ ఓపెన్ వెయిట్ విభాగంలో పిఠాపురం పట్టణంనీకి చెందిన జె.ఐశ్వర్య కాంస్య పథకం సాధించిందని కోచ్ పి.లక్ష్మణరావు తెలిపారు.ఈ సందర్భంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అండర్ 19 స్కూల్ గేమ్ సెక్రెటరీ శివరామకృష్ణ అభినందించారు.



## ఎమ్మెల్యే దివ్య కృషి.. రామాలయ నిర్మాణానికి టీటీడీ 10లక్షలు తొలి చెక్కు అందజేసిన యనమల

పజా భూమి తుని



తుని ఎమ్మెల్యే యనమల దివ్య కృషి ఫలించింది.తుని మండలం ఎం.అగ్రహారం గ్రామ పురజనులు రామాలయ నిర్మాణం చేపట్టి ప్రభుత్వ పరంగా చేయూత అందించాలని ఎమ్మెల్యే యనమల దివ్యను అభ్యర్థించారు.మంచి కార్యక్రమానికి ముందు వరసలో నిలిచే ఎమ్మెల్యే యనమల దివ్య రామాలయ నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఆమె తిరుమల తిరుపతి దేవస్థానం నకు సిఫార్సు చేశారు.ఇందుకు అనుగుణంగా టీటీడీ పది లక్షలు మంజూరు చేసింది తొలి విడతగా 2లక్షల 92 వేలు మంజూరు చేసింది.ఇందుకుసంబందించిన చెక్కును టీడీపీ పోలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు రామాలయ నిర్మాణం కమిటీ సభ్యులకు అందజేసారు.ఈకార్యక్రమంలో చింతంనీడి అబ్బాయి, మోతుకూరి వెంకటేష్,అరిగెల నర్సింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా సభ్యత్వ నమోదు తో భరోసా: వెన్నా శివ

ప్రజాభూమి శంఖవరం :



తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు తో భవిష్యత్తుకు భరోసా లభిస్తుందని ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి సీనియర్ నేత, పార్టీ టీ,ఎన్,టి,యూ,సి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న ఈశ్వరుడు ( శివ )సూచించారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభా రాజా ఆదేశానుసారం వెన్న శివ తన స్వగ్రామం కత్తిపూడి లో మంగళవారం పార్టీ కార్యాలయంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. శివ మాట్లాడుతూ సభ్యత్వ నమోదుతో ప్రమాద బీమా లభిస్తుందని, గతంలో రూ రెండు లక్షలు ఉన్న నగదును నేడు సీఎం చంద్రబాబు రూ ఐదు లక్షలకు పెంచారన్నారు. ఏదైనా అని వార్య కారణాలవల్ల మృతి చెందితే తక్షణసాయంగా మట్టి ఖర్చుల కింద రూ 10 వేలు అందిస్తారన్నారు . రూ 100తో రెండేళ్ల సభ్యత్వం, రూ లక్ష తో శాశ్వత సభ్యత్వం పొందాలని సూచించారు. రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీకి లేని కార్యకర్తలు ఒక్క టీడీపీకి మాత్రమే ఉన్నారని, పార్టీకి బలం కార్యకర్తలేనని, కార్యకర్తల జీవితాల్లో వెలుగు నింపడమే చంద్రబాబు లక్ష్యమని శివ అన్నారు. అనంతరం సభ్యత్వం ఆన్లైన్ లో నమోదును నాయకులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సాధనాల లక్ష్మీ బాబు, కేళ%శీ%గి జనార్ధన్, కొయ్య రమణ, కంచిపోయిన శ్రీను, గాబు కృష్ణమూర్తి, పిర్ల అప్పారావు, వెంకటరమణ, నాగేశ్వరరావు, నాయుడు ఈశ్వరరావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## అట్టహాసంగాఅరబిందో ఫార్మా లైఫ్ ఈజ్ ఫార్మా వర్చువల్ ప్రారంభోత్సవం

ప్రజా భూమి తుని




కాకినాడ జిల్లా తొండంగి మండలం ఏవీ నగరంలో ధన్వంతరి అరబిందో ఫార్మా లైఫ్ ఈజ్ ఫార్మా కంపెనీలో వర్చువల్ ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ధన్వంతరి జయంతుని పురస్కరించుకుని ప్రధాన మంత్రి అరబిందోఫార్మా లైఫ్ ఈజ్ ఫార్మా కంపెనీని నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు.ఏవీనగరంలో జరిగిన కార్యక్రమంలో విసి నిత్యానంద రెడ్డి కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ కాకినాడ జిల్లా కలెక్టర్ సన్మోహన్ సగిలి పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి టీడీపీ నేతలు యనమల నాగేశ్వరరావు యనమల రాజేష్ కొయ్య శ్రీను చొక్కా అప్పారావు,కోడా వెంకటరమణ దూలం మురళి బంటుపల్లి అన్వేష్,అరిగెల నర్సింహమూర్తి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఎర్రవరంలో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన లబ్ధిదారులకు శిక్షణ తరగతులు

బిజెపి జిల్లా కార్యదర్శి
కొల్లా శ్రీనివాస్
ప్రజా భూమి ప్రతినిధి
ఎర్రవరం



ప్రధాన మంత్రి విశ్వ కర్మ యోజన లబ్ధిదారులకు శిక్షణా తరగతులు ఏలేశ్వరం మండలం ఎర్రవరం విజ్ఞాన జ్యోతి కళాశాల వద్ద పి. యం విశ్వ కర్మ యోజన పథకానికి అర్హులైన అభ్యర్థులకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు బీజేపీ కాకినాడ జిల్లా కార్యదర్శి కొల్లా శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 2023 ,సెప్టెంబర్ 17 న విశ్వ కర్మ జయంతి ని పురస్కరించుకుని చేతి ,కుల వృత్తుల వారికి చేయూత నివ్వడం కోసం ఈ పథకాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.వృతుల వారీగా వారం రోజులు శిక్షణ అనంతరం పరికరాలు, రోజూ వారి అలవెన్స్ తో పాటు సర్టిఫికేట్ ఇస్తారని,బ్యాంక్ ద్వారా రుణాలు పొందవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమం లో శిక్షకులు అమూల్య ,ఆశిష్ పాల్గొన్నారు.

## పోస్టల్ డిపార్ట్మెంట్ పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని కాకినాడ ఎంపీ కి వినతి

ప్రజా భూమి ప్రతినిధి
కాకినాడ



పోస్టల్ పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించాలని ఆల్ ఇండియా పోస్టల్ &అర్ ఎమ్.ఎస్ పెన్సనర్స్ అసోసియేషన్ కాకినాడ డివిజన్ కోరింది. ఈమేరకు కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ కు అసోసియేషన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాత పెన్షన్ విధానం అమలు పరచాలని అన్నారు. 18 నెలల డియర్ నెస్ పే బకాయిలు చెల్లించాలన్నారు. 80 ఏళ్లు వచ్చిన ప్రతి పెన్సనర్ కు హైహ్ పెన్షన్ ఇవ్వాలని, 8వ వేతన సంఘం వేయాలని డివిజనల్ కార్యదర్శి తురగా సూర్యారావు కోరారు.సమస్యలపై కాకినాడ ఎంపి. తంగెళ్ళఉదయ శ్రీనివాస్ సానుకూలంగా స్పందించారన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు జి వి లక్ష్మీనారాయణ వి.వీర్రాజు,సిహెచ్. రామారావు,ఎన్.త్రినాథరావు, ఎస్వీయన్ సాయి రామ్ పాల్గొన్నారు.

## సొంత తల్లి,చెల్లిని కోర్టుకీడ్చిన ఘనత జగన్ రెడ్డిదే: తెలుగుదేశం పార్టీ కో ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే "పిల్లి "

ప్రజాభూమి,కాకినాడ రూరల్



రాష్ట్రంలో అధికార తెలుగుదేశం , విపక్ష వైసిపి కి మధ్య తేడా క్యాడర్, క్యారెక్టర్ అని , కార్యకర్తలే కుటుంబంగా తెలుగుదేశం ఉంటే,క్రిమినల్స్ కార్యకర్తలుగా ఉన్న పార్టీ వైసిపి అని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి ఎద్దేవా చేశారు. కాకినాడ రూరల్ మండలం చీడిగ, కొవ్వాడ గ్రామాల్లో కో ఆర్డినేటర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి టీడిపి శ్రేణులతో కలసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కార్యకర్తల పరువునే కాకుండా సొంత తల్లి , చెల్లిని కోర్టుకు ఇడ్చిన ఘనత జగన్ రెడ్డి కి దక్కిందని విమర్శించారు.తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సంక్షేమమే పరమావధిగా జాతీయ అధ్యక్షులు,ముఖ్యమంత్రి చంద్రబాబు, జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చర్యలు తీసుకుంటున్నారని, అందులో భాగంగానే సభ్యత్వ నమోదు చేపట్టి కార్యకర్తలకు అండగా నిలుస్తూ కేవలం వంద రూపాయల తో ఐదు లక్షల రూపాయల ప్రమాద బీమా అందిస్తున్నారని, కార్యకర్త మరణిస్తే మట్టి ఖర్చులకు పది వేలు ఇస్తారని , సభ్యత్వం పొందిన కార్యకర్తల కుటుంబాలకు విద్య, వైద్య సహాయం అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో విజిలెన్స్ వాక్ థాన్

ప్రజా భూమి గండేపల్లి.



సూరంపాలెంలోని పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజిలెన్స్ అవేర్ నెస్ వీక్ -2024 సందర్భంగా ఈ సంస్థ ఉద్యోగులు రామేశ్వరంపేట కూడలి వరకు వాక్ థాన్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీఎం పవన్ కుమార్ మాట్లాడుతూ అవినీతి నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎవరైనా కేంద్ర ప్రభుత్వ అధికారులు అవినీతికి పాల్పడితే 'పిడిపి 'చట్టం ద్వారా సంబంధిత అధికారులకు, విజిలెన్స్ కమిషన్ కు ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొన్నారు. ప్రజలంతా తమ వంతు కృషిచేసి అవినీతికి వ్యతిరేకంగా పోరాడి దేశాన్ని ముందుకు తీసుకు వెళ్ళవలసిందిగా ఈ తెలిపారు. చిన్నపిల్లలలో విద్యార్థి దశ నుండి అవినీతి గురించి, దేశ సమగ్రత గురించి అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ర్యాలీలో అవినీతికి వ్యతిరేకంగా ప్రదర్శించిన "అవినీతి వద్దు నిజాయితీ ముద్దు", "అవినీతి సొమ్ము నిలువదు నమ్ము", "చేయి చేయి కలుపుదాం అవినీతిని తరుముదాం" తదితర నినాదాలు పలువురిని ఆకొట్టుకోవడమే కాక ఆలోచింపచేసాయి. ఈ సందర్భంగా నాయకంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేసారు. ఈ కార్యక్రమంలో మేనేజర్లు వీరేంద్ర, కోటేశ్వరరావు, మహేష్, మూర్తి పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## నవంబర్ 4వ తేదీన ప్రతిపాడు లో జరుగు లక్ష దీపాల మధ్యన కోటి బిల్వర్చన పూజను జయప్రదం చేయండి అయ్యప్ప స్వాములు

ప్రజాభూమి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు జాతీయ రహదారి సమీపంలో సుమారు 8 ఎకరాల ప్రాంగణంలో వచ్చే నెల నాలుగో తేదీన అనగా నవంబర్ 4 కార్తీక సోమవారం రోజున అయ్యప్ప స్వామి కోటి బిల్వర్చన పూజా చేపట్టనున్నామని, దీనిలో భాగంగా భక్తులచే లక్ష దీపోత్సవ కార్యక్రమం తలపెట్టామని అయ్యప్ప గురుస్వామి చంటి తెలిపారు.ఈ మహత్తర అయ్యప్పపూజ కార్యక్రమానికి శబరిమలై సన్నిధానం నుండి పందల రాజ్య వంశీకులు మేల్ శాంతి , నారాయణ వర్మ, గ్వరువులు ఈ పూజకు హాజరవుతారని తెలిపారు. ఆ రోజు ఉదయం నుండి పలు ఆధ్యాత్మిక పూజ కార్యక్రమాలు ఈ ప్రాంగణంలో చేపట్టబడతాయని అనంతరం సాయంత్రం లక్ష దీపాల మధ్య అయ్యప్ప స్వామి కోటి బిల్వర్చన పూజ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే లు జ్యోతుల నెహ్రూ, వరుపుల సత్య ప్రభ లు అన్ని విధాలుగా సహాయ సహకారములు అందిస్తున్నారు అనిఈ సందర్భంగా కమిటీ సభ్యులు తెలిపారు... గురువులు,అయ్యప్ప స్వాములు తోపాటు,భక్తులు, ఆధ్యాత్మిక చింతన కలిగిన ప్రతి ఒక్కరు వచ్చి ఈ మహత్తర అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## జనసేన ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి తమ్మయ్యబాబుతో నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం లింగంపర్తిలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి వరుపుల తమ్మయ్యబాబు నివాసంలో నియోజకవర్గ ఎలక్ట్రానిక్ మీడియా నూతన కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా మంగళ వారం కలిశారు.నూతన మీడియా కార్యవర్గాన్ని వరుపుల తమ్మయ్యబాబు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గంతో పాటు సభ్యులందరినీ ఆయన పరిచయం చేసికున్నారు.ప్రెస్ క్లబ్ సభ్యులు ఆయనని ఘనంగా సన్మానించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దాకారపు కృష్ణ,ప్రధాన కార్యదర్శి తుమ్మల సుబ్బులని సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ప్రత్తి శ్రీనివాస్ (సివిఆర్ వాసు)మానూరి గంగరాజు,ఎండి అధికార్, ప్రత్తిపాడు,ఏలేశ్వరం, శంఖవరం,రౌతులపూడి,కిర్లంపూడి మండలాల ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తూర్పు లక్ష్మీపురం లో పీఎం విశ్వకర్మ యోజన పథకం అవగాహన సదస్సు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం రూరల్ మండలం తూర్పు లక్ష్మీపురం గ్రామంలో ఏలేశ్వరం రూరల్ మండల అధ్యక్షులు కూరాకుల రాజా అధ్యక్షతన మండల ఉపాధ్యక్షుడు పతివాడ.వేంకటేశ్వర రావు సారధ్యం భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు ఉమ్మిడి. వెంకట్రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ గ్రామంలో పి యం విశ్వకర్మ యోజన పథకం అట్టడుగు బడుగు బలహీన వర్గాల ప్రజానీకంకు ఒక సంజీవని వంటిదని ఈ యొక్క పథకాన్ని ప్రతి ఒక్క సామాజిక వర్గం వారు వారి యొక్క కులవృత్తులకు సంబంధిత శిక్ష ఇచ్చి ఉపాధి ఇవ్వడం జరుగుతుంది అని దీనికి గత సంవత్సరం నరేంద్ర మోడీ గారి పుట్టినరోజు నాడు యొక్క పథకాన్ని ప్రవేశపెట్టారని మరి నేడు ఈ పథకాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు యువతులకు యువతకు తెలియజేశారు యొక్క కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బంధం అనిల్ కుమార్ లింగంపర్తి గ్రామ నాయకులు కర్రెడ్ల ఏసుబాబు దొంతంశెట్టి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బాలల చే పర్యావరణ రహిత దీపావళి

ప్రజాభూమి, కాకినాడరూరల్




కాకినాడ రూరల్ నియోజకవర్గం నడకుదురు నెంబర్ -1 స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు చే మంగళవారం పర్యావరణ రహిత దీపావళి నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాకాడ వెంకట రమణ విద్యార్థిని, విద్యార్థులకు కాలుష్యం గురుంచి వివరించి టపాసులు,బాణాసంచా వల్ల పర్యావరణం దెబ్బ తింటుందని తెలిపారు. మట్టి ప్రమిదలలో దీపాలు వెలిగించి దీపావళి జరుపు కోవాలని, తగు జాగ్రత్త లు తీసుకోవాలని తెలిపారు.పిల్లలు చే ప్రమిదలలో దీపాలు వెలిగించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పశుగణన సేకరణ కు రైతులందరు సహకరించండి.

డా:సూర్య ప్రకాష్.జాయింట్ డైరెక్టర్ పశుసంవర్ధక శాఖ.



ప్రజా భూమి కోటనందూరు

21వ అఖిల భారత పశుగణన సేకరణలో రైతులందరు తగు సమాచారం యిచ్చి సహకరించాలని పశుసంవర్ధక శాఖ కాకినాడ జిల్లా జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సూర్యప్రకాష్ విజ్ఞప్తిచేశారు. కోటనందూరు పశువైద్య శాల తనిఖీ కి వచ్చిన సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ పశుగణన ప్రారంభం అయిందని వచ్చే సంవత్సరం ఫిబ్రవరి నెలాఖరు తో పూర్తవుతుందని, జిల్లా వ్యాప్తంగా 296మంది విషయ సేకరణ దారులు,54మంది పర్యవేక్షకులు, 10మంది అసిస్టెంట్ డైరెక్టర్ లు ఒక డిప్యూటీ డైరక్టర్ ఈ పశుగణన కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని అన్నారు.పశుసంవర్ధకరంగంలో అభివృద్ధి సాధించడానికి సరైన ప్రణాళిక లు తయారు చేయడానికి ఈ పశుగణన కార్యక్రమం కీలకమైనందున రైతులందరు సరైన సమాచారం యివ్వవలసినదిగా ఆయన తెలిపారు.ఈ పశుగణన లో ఆవులు, గేదెలు, మేకలు, గొర్రెలు, ఎద్దులు, కోళ్ళు, కుక్కలు, కుందేళ్ళు వంటి సమస్త జంతు జాతుల సమాచారాన్ని సేకరిస్తారనీ ఈ సందర్భంగా తెలియజేశారు.ఈయన వెంట అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీధర్,పశువైద్యులు డాక్టర్ రత్నతేజ సిబ్బంది పాల్గొన్నారు.

## పక్షవాతానికి వెంటనే వైద్య చికిత్స అవసరం



ప్రజాభూమి, కాకినాడరూరల్

మెదడులో ఉన్న కణాలకు, రక్తనాళాలకు నష్టం జరిగి రక్తం సరఫరా కాకపోతే శరీరంలో కుడి లేదా ఎడమవైపు గాని ఉన్న అవయవాలు చచ్చుబడిపోడాన్ని పక్షవాతం అంటామని ఈ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్య చికిత్స అందిస్తే త్వరగా కోలుకుంటారని ప్రముఖ న్యూరో ఫిజీషియన్ డాక్టర్ బెజవాడ కామరాజు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ లో ప్రపంచ పక్షవాత నివారణ దినోత్సవం పురస్కరించుకుని అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. మెదడులో కణు తులు, కొవ్వు పదార్థాలు అధికంగా తీసుకోవడం, మెదడు వాపు, గుండె జబ్బు, స్థూలకాయం, అధిక రక్తపోటు ,మానసిక ఒత్తిడి వలన ఈ వ్యాధి వస్తుందన్నారు. ఆకస్మాత్తుగా శరీరంలోని ఒక భాగంపై నియంత్రణ కోల్పోవడం, అయోమయం, కళ్ళు తిరగడం, ఆకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి, వాంతులు, మూతి ఒక వైపు వంకర పోవడం, ఒకే వస్తువు రెండుగా కనపడటం వ్యాధి లక్షణాలని డాక్టర్ కామరాజు తెలిపారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో డాక్టర్ కామరాజు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ప్రసాద్ నాయుడు, చింతపల్లి సుబ్బారావు, కృష్ణ, రాజా తదితరులు పాల్గొన్నారు.

## అన్నీ చేసారూ...పాఠశాల ఏర్పాటు చేయండి సార్

### యనమలకు మాజీ కౌన్సిలర్ సిద్ధాంతపు వినతి

ప్రజా భూమి తుని

తుని మున్సిపాలిటీలో రామకృష్ణ కాలనీకి ఓ స్పెషాలిటీ ఉంది.సీనియర్ నేత యనమల రామకృష్ణుడు పట్టణ వాసుల కోసం రామకృష్ణ లేఅవుట్ వేయించి వందలాది మందికి స్వగృహ యోగం కల్పించారు.అన్ని మౌళిక వసతులు కల్పించిన యనమల ఈకాలనీపై ఎప్పటికప్పుడు ఫోకస్ పెడుతూనే ఉన్నారు.సిమ్మెంట్ రోడ్లు, డ్రైన్లు, వేయించారు.మంచినీటి సదుపాయం కల్పించారు.ఇక పాఠశాలను కూడ ఏర్పాటు చేయాలని యనమలను మాజీ కౌన్సిలర్ సిద్ధాంతపు సత్తిబాబు కోరారు.ఈమేరకు యనమలకు సత్తిబాబు వినతి పత్రం అందజేశారు



ప్రజాభూమి
రాజమహేంద్రవరం,

# బిజెపి సభ్యత్వాలకు ప్రజలనుంచి విశేష స్పందన!

## మండల బిజెపి అధ్యక్షులు సలాది.



ప్రజాభూమి, రామచంద్రపురం.

భారతీయ జనతా పార్టీ సభ్యులు నమోదులో ప్రజలు ముందుకు వచ్చి ఉత్సవాంగా స్వచ్ఛందంగా సభ్యత్వాలు నమోదు చేయించు కుంటున్నాయి కాజులూరు మండలం బిజెపి అధ్యక్షుడు సలాది వీరబాబు అన్నారు.ఈమేరకు బిజెపి కాజులూరు మండల శాఖ ఆధ్వర్యంలో పెనుమళ్ళ, శీలలంక ,తణుకువాడ, కోలంక గ్రామంలో గత రెండు రోజులుగా ఈసభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగిందని అన్నారు.ఈసందర్భంగా వీరబాబు మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ సాధారణ సభ్యత్వం నమోదు కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతున్ననేపథ్యంలో .ప్రస్తుతం అక్టోబరు31 వరకు ఉన్న గడువును, నవంబరు 15 వరకు పొడిగించారని మండల తెలిపారు. 2019 నాటికి ప్రపంచంలో అత్యధిక సభ్యత్వాలున్న పార్టీ బిజెపి యే అన్నారు.ఇప్పటికే 18 కోట్లు బిజెపికి సభ్యత్వాలు నమోదు కాగా,బిజెపి మీద ఉన్న నమ్మకం, అభిమానంతో 3 వసారి ప్రధానిగా మోదీ దేశానికి ప్రజలకు చేస్తున్నసేవకు ప్రజలు,కార్యకర్తలు అందరూ బూత్ నుండి జాతీయ స్థాయి వరకు"ఆన్ లైన్"సభ్యత్వసేకరణ, ద్వారా తన రికార్డులను తానే తిరగరాసి 20 కోట్ల అయ్యాయని అన్నారు.విషయాన్ని జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు, సభ్యత్వ ప్రముఖ్ పాలూరి సత్యానందం తెలిపారని వీరబాబు అన్నారు.జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు ఆధ్వర్యంలో నవంబరు 3న క్రియాశీల సభ్యత్వాల సమావేశం ఉంటుందని తెలియ జేశారు .మండలంలో అత్యధికంగా సభ్యత్వాలు నమోదు అవుతున్నాయని ఏ గ్రామం వెళ్ళిన ఏ వీధికి వెళ్ళిన నరేంద్ర మోడీ పేరు చెప్పగానే ప్రజలు బ్రాహ్మరథం పడుతున్నారని ఇప్పటివరకు అత్యధిక సభ్యత్వాలు ప్రతి పోలింగ్ బూత్లను జరిగాయని అన్నారు.వచ్చే వారంలో పూర్తిగా వివరాలతో సభ్యత్వాలు నమోదు సంఖ్య తెలియజేయడం జరుగుతోందని తెలిపారు. ఇప్పటివలకూ సహకరిస్తున్న కార్యకర్తలకు, సభ్యత్వాలను నమోదు చేసుకున్న ప్రజలందరికీ , అభినందనలు శుభాకాంక్షలు తెలియజేస్తూ ముందస్తుగా దీపావళి శుభాకాంక్షలు వీరబాబు తెలియజేశారు

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి!




ప్రజాభూమి, రామచంద్రపురం

స్థానిక ప్రభుత్వ డిగ్రీకాశాల రామచంద్రపురంలో కళాశాల ప్రిన్సిపల్ డా.ఎన్ .శ్రీనివాస్ అత్యక్షతన సిఇసి ఆదేశాల మేరకు సర్దార్ వల్లా భాయ్ పటేల్ జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకుని, జాతీయ ఐక్యతా దినోత్సవమును పాటింటించారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు చేత పొలిటకల్ సైన్స్ అధ్యాపకులు కె.రవి బాబు ప్రతిజ్ఞ చేయించారు. ఆనంతరం కళాశాల ప్రిన్సిపాల్ సర్దార్ వల్లభాయ్ పటేల్ గురించి ప్రసంగించారు. అదే విధముగా వైస్ ప్రిన్సిపాల్ పద్మజ మాట్లాడుతూ, వల్లభాయ్ పటేల్ ఉక్కుమనిషి అని ఈసంధర్భంగా అభివర్ణించారు. అనంతరం కళాశాల అధ్యాపకులు విద్యార్యులతో మానవహారం, ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అద్యాపకులు ,విద్యారులు. అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నిబంధనలు పాటించాలి పండగ కంటే ప్రాణం ముఖ్యం! - సిఐ అశోక్ కుమార్



ప్రజాభూమి ,రామచంద్రపురం

దీపావళి టపాసులు అమ్మకందార్లు ప్రభుత్వం , సూచించిన అని నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు మంగళవారం స్థానిక కృత్తివేంటి పేర్రాజు పంతులు కళాశాల క్రీడా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన దీపావళి దుకాణాల సముదాయాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్ ఫైర్ ఆఫీసర్ నాగేశ్వరరావు పోలీసు మరియు ఫైర్ సిబ్బందితో కలిసి తనిఖీ చేశారు దుకాణదారులతో సమావేశం నిర్వహించి తగు సూచనలు చేశారు ప్రతి దుకాణం వద్ద ఇసుక నీరు అగ్నిమాపక పరికరం తప్పకుండా ఉండాలని తెలిపారు

# ప్రమాదవశాత్తు పుష్కరకాలంలో పడి యువకుడు మృతి.



ప్రజాభూమి గండేపల్లి.

గండేపల్లి మండలం మురారి గ్రామ శివారు పుష్కరకాలంలో సోమవారం రాత్రి పడి గల్లంతయ్యాడు, మంగళవారం ఉదయం సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి, కాలువలో పడిన అదే గ్రామానికి చెందిన, ఇనపాల ధర్మరాజు ను, బయటికి తీసే చర్యలు చేపట్టారు, వివరాలు మేరకు మురారి గ్రామానికి చెందిన ఇనపల ధర్మరాజు (30) సంవత్సరాలు సోమవారం రాత్రి పెద్ద చెరువు వద్ద పొలంలోకి వెళ్లేందుకు ఆక్విడెట్ వాల్ దాటుతుండగా, పుష్కర కాలవలో ప్రమాదవశాత్తు పడిపోవడంతో, కాలంలో గాలించిన దొరకకపోవడంతో మంగళవారం ఉదయం కాలవలో తేలడంతో గ్రామస్తులు బయటికి తీశారు, సమాచారం తెలుసుకున్న, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, వై. ఆర్. కె. శ్రీనివాస్, సబ్ ఇన్స్పెక్టర్, శివ నాగు సంఘటన స్థానానికి వెళ్లి ప్రమాద పరిస్థితులను పరిశీలించి, మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్లు. తెలిపారు.దీనిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు, ఎస్సై యు. వి. శివ నాగు, తెలిపారు.

# అక్టోబర్ 30 తేది న కాకినాడలో ప్రొఫెసర్ సాయిబాబా సంస్మరణ సభ

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ యూటీఎఫ్ టీచర్స్ హెూమ్ లో అభ్యుదయవాది, మేధావి ప్రొఫెసర్ జి.ఎన్. సాయిబాబా సంస్మరణ సభ ప్రజా సంఘాలు, పౌర సంస్థలు ఆద్వర్యంలో జరుగుతుందని ప్రముఖ సామాజిక ఉద్యమ నాయకులు అయితాబత్తుల రామేశ్వరరావు, సైన్స్ ఉద్యమ నాయకులు కె ఎం ఎం ఆర్ ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 30వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు ఈ సంస్మరణ సభ నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఉభయ గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఇళ్ళ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగే సభలో ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి. లక్ష్మణ్ ప్రధాన వక్తగా ఉపన్యాసిస్తారని, అసోసియేట్ ప్రొఫెసర్, సాయిబాబా సోదరుడు ప్రొఫెసర్ జి. రాందేవ్, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డా. చెలికాని స్టాలిన్ ప్రసంగిస్తారని తెలిపారు. పెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే ఇండియాలో సాయిబాబా మరణానికి దారితీసిన పరిస్థితులు అత్యంత బాధాకరమని, ఒక పల్లెలో సాధారణ కుటుంబంలో జన్మించి డిల్లీలో ప్రొఫెసర్ స్థాయికి ఎదిగిన సాయిబాబా ప్రజల కనీస హక్కుల కోసం ఆలోచించిన మేధావిగా పరిణితి చెందాడని, ఆయన మరణం ప్రజాస్వామ్యం, పౌర హక్కులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయనేది మరో సారి తేటతెల్లం చేస్తుందని రామేశ్వరరావు పేర్కొన్నారు.ప్రొఫెసర్ సాయిబాబాను స్మరించుకోవడం కనీస కర్తవ్యంగా భావించి ప్రజలు సభకు హాజరై జయప్రదం చేయాలని కోరారు.

# నల్ల బంగారం కొల్లగొడుతున్నారు!

**కాజులూరులో అనుమతులు లేకుండా ఏదేచ్ఛేయగా మట్టి తవ్వకాలు.**
**స్థానిక రెవెన్యూ సిబ్బంది అండదండలతోనే తోలకాలు.**
**తూతూమంత్రంగా తనిఖీలు షరామామూలే.**
**మండలంలో మట్టితోలకాలుపై నిఘా పెట్టాం.**
**కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తాం తాహశిల్దార్.**

ప్రజాభూమి రామచంద్రపురం.





నిబంధనలకు విరుద్ధంగా కాజులూరు మండలంలో ఎటువంటి అనుమతులు లేకుండా మట్టి మాఫియా దారులు నల్ల బంగారాన్ని కొల్లగొడుతూ సొమ్ములు చేసుకుంటున్నారు. గతవారం రోజు నుంచి మండలంలో పలుచోట్ల ఈ మట్టి మాఫియా ఆగడాలకు అడ్డు అదుపు లేకపోవడంతో గ్రామాల్లో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దీంత సంబంధిత శాఖ అధికారులు మౌనంగా ఉండటంపై మండలంలో విచ్చలవిడిగా తిరుగుతున్న ట్రాక్టర్లతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని ప్రజలు భయాందోళన చెందుతున్నారు.ఈతతంగం అంతా స్థానిక రెవెన్యూ అండదండలతోనే కొనసాగుతోందని ప్రజలు బాహాటంగానే చెబుతున్నారు.ఎవరైనా సమాచారం ఇస్తే స్థానిక రెవెన్యూ సిబ్బంది తూతూమంత్రంగా తనిఖీలు నిర్వహించి రహదారిపై యదేచ్ఛగా వెళుతున్న ట్రాక్టర్లు లకు నామమాత్రపు ఫైన్ విదించి చేతులు దులుపుకున్నారు.మట్టిని తవ్వకాలు జరిపే చోట ప్రొక్లేన్లు ప్రత్యేకంగా కనిపించినా వాటిపై కేసులు నమోదు చేసిన దాఖలాలు లేవు. మండలానికి చెందిన బందనపూడి గ్రామ రెవెన్యూ పరిధిలో ఒకచోట భారీఎత్తున మట్టి తవ్వకాలు జరుపుతున్నా అదికారులు ఉదాశీనతో చూచి చూడనట్లు వ్యవహరించడంతో పగలు రాత్రి తేడా లేకుండా విచ్చలవిడిగా తోలకాలుజరుగుతున్నాయి .అక్రమ మట్టి తవ్వకాలపై ప్రజలు ఆందోళన చెందడంపై క్రిందిస్థాయి రెవిన్యూ సిబ్బంది తనిఖీ చేసినాఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకపోయినా పలుకుబడితో అక్రమ మట్టి తవ్వకాలను పగలు నిలిపివేసి రాత్రులు మళ్ళీ తోలకాలు ప్రారంభించారు.తాళ్లరేవుకు చెందిన వ్యక్తులు మాతుకుమిల్లి గ్రామంలో ఎటువంటి అనుమతలు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నారు . వాస్తవానికి మే, జూన్ నెలల్లో ఈ మట్టి తవ్వకాలు జరుపుతూ ఉంటారు అలాకాకుండా నిత్యం సంవత్సరం పొడుగునా ఎదో చోట ఈతవ్వకాలు జరుగడం పరిపాటైయ్యింది.ఆమట్టిని ట్రాక్టర్లు ,భారీ వాహనాల ,ద్వారా బందలపూడి గ్రామం మీదుగా వెళుతున్నాయని రోడ్డుపై వెళ్తున్న స్కూల్ పిల్లలు చిన్న పిల్లలు వృద్దులు ఇబ్బందులు గురవుతున్నారని వెంటనే సంబంధిత అధికారులు చర్యలు చేపట్టి అక్రమ మట్టి తవ్వకాలను ఆపు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**అనుమతులు తప్పనిసరి తాహశిల్దార్ శివకుమార్.**



మండలంలో ఎవరైనా మట్టి తోలుకోదలచినా మైనింగ్ శాఖాధికారులు అనుమతులు తప్పనిసరిగా ఉండాల్సిందే నని కాజులూరు తాహశిల్దార్ ఎల్ శివకుమార్ స్పష్టం చేశారు.ఈమేరకు మండలం లో యదేచ్ఛగా కొనసాగుతున్న అక్రమ మైనింగ్ తవ్వకాలపై ఆయన్ని వివరణకోరగా మాట్లాడుతూ మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నాయని తన దృష్టికి రాలేదని రహదారిపై ట్రాక్టర్లతో రవాణా అవుతుందన్న సమాచారంతో రెవెన్యూ ఇన్స్పెక్టర్,విఆర్ఓ,పంపించామని మట్టితో వెళుతున్న ట్రాక్టర్లుకు ఫైన్ వేసిన తరువాత పంపుంచడం జరిగిందన్నారు.దీంతో స్పందించిన ఆయన సంబంధిత విఆర్ఓ,విఆర్ఓ లను సంఘటనాస్థలానికి పంపించి నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.నిబందనలు అతిక్రమించి తోలకాలు జరిపితే వాహనాలు సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతోందని తాహశిల్దార్ ఈసంధర్భంగా హెచ్చరించారు.

# మద్యం ధరలు తగ్గించామని గొప్పలు వద్దు! పేదలపై భారాలు తగ్గించండి!

**18 న ఇళ్లస్థలాలపై సచివాలయ ముందు ఆందోళన**
**భీమోలు భూసమస్యను పరిష్కరించండి!**
**వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్సులు సి హెచ్ కోటేశ్వరరావు ఆవుల శేఖర్ లు ప్రభుత్వానికి హితవు!**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





రాష్టం లో సమాజానికి చెడు కలిగించే మద్యం ధరలు తగ్గించామని గొప్పలు చొప్పుకోవద్దని, పేదలపై భారాలు తగ్గించి, సూపర్ సిక్స్ హామీ లు అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సి హెచ్ కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ లు రాష్ట్ర ప్రభుత్వానికి హితావు పలికారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తూర్పుగోదావరి జిల్లా జనరల్ బాడీ సమావేశం జిల్లా అధ్యక్షులు తాటిపాక మధు అధ్యక్షతన రాజమండ్రి సిపిఐ కార్యాలయం నందు జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా సి హెచ్ కోటేశ్వరరావు, ఆవుల శేఖర్ లు హాజరై వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని మద్యాంధ్రప్రదేశ్ గా మారుస్తున్నారని, రాష్ట్రము లో గ్రామాల్లో మద్యం విచ్చలవిడిగా అమ్మకాలు అధికార పార్టీ నాయకులే అమ్మడం ఏమిటని వారు ప్రశ్నించారు. రాష్ట్రములో పేదలపై భారాలు మోపుతూ ఆర్థికంగా చితికిపోయేలా చేయడం మంచిది కాదన్నారు. విద్యుత్ చార్జీలు పెంపు ఉపసంహరించుకోవాలని, నిత్యావసర వస్తువులు రోజు రోజుకి పెరుగుతున్నా వాటిని అదుపు చేయలేకపోవడం ప్రభుత్వం నిర్లక్ష్యం కారణమని, వెంటనే ధరలు తగ్గించి పేదలకు ధరలు అందుబాటులో ఉండేలా చూడాలని వారు డిమాండ్ చేశారు.ఎన్నికలు ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీ లతో పాటు ఇతర హామీలను అమలు చేయాలని వారు కోరారు. భీమోలు గ్రామంలో దాదాపు 360 ఎకరాలు 143 మంది భూమి లేని నిరుపేదలకు 1976 లో పట్టాలు ఇచ్చినప్పటికి, మారెడ్డి జగ్గారావు కుమార్తెలు కరిబండి సూర్యకుమారి, పోతిరెడ్డి వీర రాఘవమ్మా, వారి కుమారుడు పోతిరెడ్డి సర్వరాయుడు కలిసి ఆ భూమి పై కొంతమంది కౌలుదారులను సృష్టించి రెవిన్యూ అధికారులు అండ తో కోర్టు లో కేసులు వేసి నిజమైన పట్టాదారులను ఆ భూములనుండి వెళ్లగొట్టారని, రెవిన్యూ అధికారులు, పోలీసులు కూడా వారికే వత్తాసు పలకడం ఏమిటని వారు ప్రశ్నించారు. జిల్లాలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు, సాగుభూములు లేని వారు చాలా మంది వున్నారని జిల్లాలో ప్రభుత్వ భూములు గుర్తించి వారికి పంచాలని కోరారు. నవంబర్ 4 వ తేదీన సూపర్ సిక్స్ హామీలతో పాటు ఇతర హామీలు అమలు చేయాలని జిల్లా కలెక్టర్లకు మెమోరాండాలు అందజేయాలని కోరారు.రాష్ట్ర వ్యాప్తంగా పేదల సాగులో వున్న ప్రభుత్వ భూములకు అన్ని హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పేదల దగ్గర వున్న 15 లక్షల ఎకరాల అసైన్డ్ భూములు అన్యాక్రాంతం అయ్యాయని, తిరిగి ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచాలని కోరారు. నవంబర్ నెల 18వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో భాగంగా గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి పేదలకు 5 లక్షల రూపాయలతో గృహ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ గ్రామ సచివాలయాల ముందు సిపిఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాలు కలిసి ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కె రాంబాబు, సీపీఐ నగర కార్యదర్శి వి కొండలరావు, బీకేఎంయు రాష్ట్ర సమితి సభ్యులు కె రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె జ్యోతి రాజు, , బీకెఎం యు కోశాధికారి టి నాగేశ్వరరావు, జట్లసంఘము కార్యదర్శి సప్ప రమణ, బీకేఎం యు నాయకులు కోవడయ్య, రమేష్ రవణమ్మ సాగర్ పేపర్ మిల్ రామకృష్ణ ఏఐటీయూసీ నాయకులు తదితరులు ప్రసంగించారు.

# కాకినాడ ఐడిఏ ఆధ్వర్యంలో" ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ "దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



స్థానిక నాగమల్లి తోట వద్ద ఉన్న శ్రీసత్య దంత వైద్యశాల లో ప్రపంచ బ్రెయిన్ స్ట్రోక్ దినోత్సవం సంధర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా రాష్ట్ర ఐడిఎ కన్వీనర్ డా అడ్డాల మాట్లాడుతూ" ప్రతి సంవత్సరం, ప్రపంచ స్ట్రోక్ డే రోజుకి ఒక నిర్దిష్ట థీమ్ ఉంటుందని

2024 సంవత్సరానికి థీమ్ స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గించడానికి మరియు ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించడానికి రోజువారీ జీవితంలో శారీరక శ్రమ ను ఏదో ఒక రూపంలో చేయాలని అన్నారు.న్యూరో ఫిజీషియన్ డా అడబాల గోపి కృష్ణ మాట్లాడుతూ" స్ట్రోక్ అనేది మెడికల్ ఎమర్జెన్సీ అని , దీనిలో మెదడుకు రక్త సరఫరా అంతరాయం లేదా తగ్గడం , రక్త సరఫరా లేకపోవడం వల్ల మెదడు కణజాలం ఆక్సిజన్ మరియు పోషకాలను పొందకుండా నిరోధిస్తుందని, దీని కారణంగా మెదడు కణాలు చనిపోవడం ప్రారంభిస్తాయని, ఇది మెదడు కణాలకు మరియు శరీరంలోని ఇతర భాగాలకు కోలుకోలేని నష్టానికి దారితీస్తుందని వెంటనే చికిత్స చేయకపోతే, స్ట్రోక్స్ దీర్ఘకాలిక వైకల్యం, పక్షవాతం మరియు మరణానికి కూడా దారి తీస్తుంది అని అన్నారు .స్ట్రోక్ ప్రాణాంతకం అయినప్పటికీ, స్ట్రోక్ సంభవించినప్పుడు దాని సంకేతాలు మరియు లక్షణాలను గుర్తించడం ప్రాణాలను కాపాడుతుందని పక్షవాతం వచ్చిన వెంటనే చికిత్స అందించినట్లయితే ఒక వ్యక్తిని రక్షించవచ్చని తెలిపారు.

శరీరం యొక్క ఒక వైపు ముఖం, చేయి లేదా కాలులో తిమ్మిరి, బలహీనత లేదా పక్షవాతంఒకటి లేదా రెండు కళ్ల నుండి చూసే సమస్యఆకస్మిక మరియు తీవ్రమైన తలనొప్పినడవడం కష్టం,లేదా బ్యాలెన్స్ కోల్పోవడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే నరముల వైద్య నిపుణులని సంప్రదించాలని అన్నారు.స్ట్రోక్ రాకుండా ఉండటం కోసం కొన్ని నివారణ చర్యలు:

అధిక రక్తపోటును నియంత్రించుకోవటంకొలెస్ట్రాల్ అదుపులో ఉంచుకోవడంఆరోగ్యకరమైన బరువును కలిగి ఉండటంధూమపానం మద్యం మానివేయడం

మధుమేహాన్ని నియంత్రించుకోవడంశారీరకంగా చురుకుగా ఉంచడం వంటివి పాటించడం వలన స్ట్రోక్ రాకుండా కాపాడుకోగలమని అన్నారు.ఈ కార్యక్రమం లో డా నాగేంద్ర డా స్వరూప్ భవాని తదితరులు పాల్గొన్నారు.

# 'రెడ్‌క్రాస్' అంకితభావంతో సేవలందించాలి

ప్రజా భూమి ప్రతినిదిఅమలాపురం,




మానవ సేవేమాధవ సేవగా భావించి మానవత్వంతో స్వచ్ఛంద సేవ, వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకుని ప్రత్యేక చొరవతో చురుకుగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అంకిత భావంతో సేవలందించాలని కోనసీమ జిల్లా రెడ్ క్రాస్ కార్యవర్గ సభ్యులకు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ సూచించారు మంగళవారం స్థానిక జిల్లా కలెక్టరేట్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బ్రాంచ్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కార్యవర్గ సమావేశం సభ్యు లతో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక వాతావరణ సంక్షోభం, మానవ అత్యవసర పరిస్థి తులు విపత్తులో చిక్కుకున్న శరణార్థులకు దయతో కూడి న సేవలను రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అందించాలని బాధి తుల మన్ననలు పొందాలని కార్యవర్గానికి సూచించారు. ప్రకృతి వైపరీత్యాలలో స్వచ్ఛంద సేవలు అనే విలు వలకు కట్టుబడి సమాజ హితం కోసం రెడ్ క్రాస్ కార్యవ ర్గం పని చేయాలని సూచిం చారు. రెడ్క్రాస్ సేవల ద్వారా స్వీయ అవగాహన పెంపొం దించుకోవాలన్నారు. ప్రస్తుత తరం తరువాతి తరం మను గడకు అవసరమైన సాంకేతిక తను గురించి తెలియజేయ డం ద్వారా యువతలో ఆత్మ విశ్వాసం, విచక్షణ శక్తిని పెంపొందించాలన్నారు. యూత్ రెడ్ క్రాస్ సొసైటీలను కోఆర్డినే టర్ను నియమించి ఏర్పాటు చేయాలన్నారు. స్థానికంగా శిథిలమై ఉన్న రెడ్ క్రాస్ భవన స్థానే నూతన భవనానికి మంజూరైన నిధులతో నిర్మాణాని కి సహకారం అందించడం జరుగుతుందన్నారు .కొత్తపేట మండలం పలివెల గ్రామంలో ఉన్న స్థలంలో రక్త నిధి కేంద్రం ఏర్పాటుకు పూర్తి సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రాథమిక చికిత్స వైద్య విధానాలు పాఠశాల కళాశాలలో విద్యార్థిని విద్యా ర్థులకు నేర్పించాలని సూచిం చారు తెలిపారు. రాష్ట్ర రెడ్ క్రాస్ నుండి మంజూరైన సం చార వైద్యవాహనం 104 సంచార వైద్య సేవలు తరహాలోనే వైద్య సేవలు అవసరాలు ఎక్కువగా ఉన్నచోట్ల వైద్యులు ఔషధాలు అందుబాటులో ఉన్న ఈ యొక్క సంచార వాహనాన్ని ఏర్పాటు చేయాలని రెడ్ క్రాస్ చైర్మన్ కు సూచించారు. ఇకపై రెండు మాసాలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి పురోగతిని సమీక్షిస్తామన్నారు అధ్యక్షులు కోరు కొండ సత్యనారాయణ మాట్లాడుతూ స్థానిక జిల్లా రెడ్ క్రాస్ యూనిట్ ను ముందంజ లో నిలవడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రస్తుతం 432 మంది సొసైటీలో జిల్లా వ్యాప్తంగా సభ్యులుగా ఉన్నారన్నారు. మహాప్రస్థానం వాహన నిర్వహణకు సిబ్బంది నియమకానికి మార్గదర్శకాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ వారిని కోరారు. ఈ కార్యక్ర మం లో జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షులు పిన్నమరాజు వెంకటపతి రాజు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు

## వివాహ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుపతి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం నియోజకవర్గం తర్లుపాడు మండలం లోని తుమ్మలచేరువు గ్రామం నందు తర్లుపాడు మండల అధ్యక్షుడు షక్ బడే సాహెబ్ కుమారుని పెళ్లి కి నేడు ప్రకాశం జిల్లా పార్లమెంట్ ఇన్చార్జి మాజీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి తిరుపతి జిల్లా ఇన్చార్జి ఈద సుధాకర రెడ్డి, మార్కాపురం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి సయ్యద్ జావీద్ అన్వర్, పొదిలి మండల అధ్యక్షుడు షక్ నసీరుద్దీన్, కొనకణమిట్ల మండల అధ్యక్షుడు ధర్నసి సుబ్బారావు, మార్కాపురం పట్టణ అధ్యక్షుడు షక్ ఇస్మాయిల్, పార్టీ సీనియర్ నాయకులు శీలం రామకృష్ణ రెడ్డి, వెంకట రామీ రెడ్డి, నూతలపాటి దేవరాజు, సోషల్ మీడియా కోఆర్డినేట్ అబ్దుల్ సలాం, బర్కత్, పార్టీ నాయకులు పాల్గొన్నరు

## లంక కనకరా బాబు ను మర్యాదపూర్వకంగా కలసిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్నంలోని ఆర్ ఎం బి గెస్ట్ హౌస్ నందు 20 సూత్రాల పథకం చైర్మన్ లంక దినకర బాబును మర్యాద పూర్వకంగా కలిసిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకు రాలు శాసనాల సరోజిని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు కృష్ణ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పివి కృష్ణారావు మాజీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నయ్య కలసి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు

## బాణసంచా దుకాణా దారులు నిబంధనలు పాటించాలిఅగ్నిమాపక శాఖ అధికారి రామకృష్ణ వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం బాణసంచా విక్రయదారులు తప్పనిసరిగా అగ్నిమాపక శాఖ సూచించిన నియమనిబంధనలను పాటించాలని మార్కాపురం అగ్నిమాపక శాఖ అధికారి ఆర్ రామకృష్ణ సూచించారు, దుకాణానికి దుకాణానికి మధ్య సూచించిన దూరం తప్పనిసరిగా ఉండాలని ప్రతి దుకాణానికి రెండు డ్రమ్ముల వాటర్నిల్వఉంచుకోవాలని తెలిపారు, దుకాణాలను రేకుల షెడ్ల రూపంలో మాత్రమే ఏర్పాటు చేసుకోవాలనివిద్యుత్తు అమర్చుకునే సమయంలో షార్ట్ట్రాకుండాచూసుకోవాలన్నారు, మైనర్ పిల్లలను విక్రయించే దుకాణాలలో బాయ్స్ గా ఉంచుకో రాదన్నారు.తాత్కాలిక అనుమతులు పొందిన షాపులు 29 30 31 తేదీలలో మాత్రమేదుకాణాలునడుపుకోవాలన్నారు, హైదరాబాదులో జరిగిన ప్రమాద సంఘటనను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది నిఘా ఉంటుందని నిబంధనలకు లోబడి వ్యాపార కొనసాగించుకోవాలన్నారు. ఈసందర్భంగా ప్రజలకు రామకృష్ణ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు

## ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు - ఆర్డిఓ

ప్రజాభూమి ముదిగుబ్బ



ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా వాటి సంరక్షణకు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ధర్మవరం ఆర్డీవో మహేష్ తెలిపారు. మంగళవారం ఆయన ముదిగుబ్బ మండల పరిధిలోని మొలకవేమలలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి రహదారి నిర్మించుకొన్నారని వచ్చిన ఫిర్యాదుపై పరిశీలించారు. ఈసందర్భంగా ఆక్రమణకుగురైన సర్వే నంబర్ 354 ప్రభుత్వానికి చెందిన భూమిని పరిశీలించి దీనికి హద్దులు ఏర్పాటుచేసి, గ్రామసభ జరిగేలోపు నివేదిక అందజేయాలని ముదిగుబ్బ ఇన్చార్జి తహసిల్దార్ నారాయణస్వామికి ఆదేశించారు. మలకవేమల ముదిగుబ్బలో కోట్లాది రూపాయల విలువచేసే ప్రభుత్వ భూములు ఇదివరకే ఆక్రమణలకు గురయ్యాయని వాటిని కాపాడాలని పలువురు ఈసందర్భంగా ఆర్డీవో కు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ప్రభుత్వ స్థలాలు ఆక్రమించినట్లు ప్రజలు ఫిర్యాదుచేస్తే అధికారులు గట్టిచర్యలు చేపడతారని వివరిస్తూ రెవెన్యూ అధికారులు ప్రభుత్వ ఆక్రమణలపై ఫిర్యాదులు వచ్చినప్పుడు అలసత్వం వహించక ఎప్పటికప్పుడు స్పందించాలని ఆదేశించారు. ఆర్డీవో వెంట డిపిఓ సుమలత, తహసిల్దార్ నారాయణస్వామి, ఈఓఆర్డి దివాకర్, ఆర్ఐ, సెక్రటరీలు, వీఆర్వోలు పాల్గొన్నారు.

## నైపుణ్య గణన పకడ్బందీగా నిర్వహించాలి

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి

ప్రజాభూమి, హిందూపురంటౌన్




రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చేపట్టే నైపుణ్య గణన పకడ్బందీగా నిర్వహించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సరస్వతి సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో త్వరలో చేపట్టే నైపుణ్యఘనా పై శిక్షణ పొందిన టిఓటిచే సంబంధిత సర్వే సిబ్బందికి శిక్షణా తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల్లోనూ సర్వే సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ సర్వే చేపడుతుందన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబంలో వారి వివరాలను సేకరించి వారు ఎలాంటి రంగంపై ఆసక్తి చూపుతున్నారు అన్న విషయాలను నమోదు చేయాలన్నారు. అందుకు అనుగుణంగానే ప్రభుత్వం ఆసక్తి ఉన్న అభ్యర్థులకు శిక్షణ ఇచ్చి ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సర్వే సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకుండా అత్యంత పకడ్బందీగా సర్వే నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షకులు జయ చంద్రారెడ్డి, ప్రహ్లాద, విస్తరణాధికారి కెంచరాయప్ప, సర్వే నిర్వహణకు ఎంపికైన సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్ట్ ను సందర్శించిన మంత్రులు

### తల్లి, చెల్లిని మోసం చేసిన జగన్ కు జిల్లా ప్రజలను మోసం చేయడా మంత్రి నిమ్మల

ప్రజాభూమి మార్కాపురం





మార్కాపురం వెలుగొండ ప్రాజెక్టు, ఫీడర్ కెనాల్ సందర్శన సందర్భంగా జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు మాట్లాడుతూవెలిగొండ ప్రాజెక్ట్ పనులను మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి ,మరియు పార్లమెంట్ %డ% శాసనసభ్యులు నియోజకవర్గ బాధ్యులు ఎరిక్షన్ బాబు తో కలసి పరిశీలన 2014-19 లో గత టిడిపి పాలనలో వెలిగొండ ప్రాజెక్టుకు 1373 కోట్లు కేటాయించి 1319 కోట్లు అనగా 96 శాతం ఖర్చు చేశాంగత అయిదేళ్ళ జగన్ పాలనలో 3518 కోట్ల బడ్జెట్ కేటాయించి, కేవలం 170 కోట్లు (0.04 శాతం) మాత్రమే ఖర్చుపెట్టారు జగన్ పాలన వెలిగొండ ప్రాజెక్టుకు శాపంగా మారిందిటన్నెల్స్, ఫీడర్ కెనాల్, రిజర్వాయర్ పనులు, నిర్వాసితులకు 880 కోట్ల రూపాయలు ఇవ్వాల్సి ఉండగా , ఒక రూపాయి కూడా ఇవ్వకుండానే, ఎన్నికలముందు వెలిగొండ జాతికి అంకితం అనడం,జగన్ మార్క్ మోసం, దగా కాదారెండో టన్నెల్ లో తవ్విన రెండు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని మొదటి టన్నెల్ చివర భాగాన పోశారు. ఈ మట్టిని తొలగించకుండా నీరు వదలడం సాధ్యం అవుతుందా రెండో టన్నెల్ 12వ కిలో మీటర్ దగ్గర మూడేళ్ళ క్రితమే టన్నెల్ బోరింగ్ మెషిన్ పాడైపోయి ఉంటే దానిని ఎందుకు బయటకు తీయలేకపోయారు. టిబిఎం మెషిన్ బయటకు తీయకుండా నీళ్ళు ఇవ్వడం సాధ్యమేనారెండు టన్నెల్స్ నుండి 11,500 క్యూసెక్కుల నీరు తరలించాల్సి ఉండగా, కనీసం 10 క్యూసెక్కుల నీరు కూడా తీసుకెళ్ళలేని పరిస్దితి ఉంది. 53 టిఎంసిల సామర్ద్యం ఉన్న నల్లమలసాగర్ లో కనీసం అర టిఎంసి నీరు కూడా నిల్వ చేయలేని పరిస్దితి ఉందిలిఏ ప్రాజెక్టుకు వెళ్ళినా జగన్ మోహన్ రెడ్డి విధ్వంశమే కనిపిస్తోంది. ఎందుకంటే కడప జిల్లాకు చెందిన తమ అనుచరుడికి వెలిగొండ హెడ్ రెగ్యులేటర్ పనులు అప్పగించి, పనులు పూర్తి చేయకుండానే నిధులు తీసుకుని వెళ్ళిపోయారు2024 మార్చిలో ప్రాజెక్టుకు భూమిలిచ్చిన రైతులకు సైతం నోటీసులు ఇచ్చి సభకు రాకుండా అడ్డకుని పూర్తి కాకుండానే , 10 క్యూసెక్కులు కూడా రాని వెలిగొండ ప్రారంభోత్సవం అంటూ మోసం చేశారులిగత ప్రభుత్వం ఒక్కరంటే ఒక్కరికైనా పునరావాసం చేశామని చెప్పే ధైర్యం ఉందా?లి
ఒక్కగ్రామానికికూడాపునరావాస కాలనీలు నిర్మించి, వారిని తరలించే పని చేపట్టలేదు.ఇది రైతులను మోసం చేయడం కాదాఫీడర్ కెనాల్ అధ్వాన స్దితిలో ఉంది.దాని గుండా నల్లమల సాగర్ కు నీరు వదిలితే అది కనీసం అయిదారు చోట్ల తెగిపోయి, రిజర్వాయర్లోకి రాకుండా పోతుందిలిరెండు దశల్లో వెలిగొండ ప్రాజెక్టును వెనువెంటనే పూర్తి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు ఫేజ్-1లో హెడ్ వర్క్స్,రెండు టన్నెల్స్ ,ఫీడర్ ఛానెల్, రిజర్వాయర్, రెగ్యులేటర్ వంటి నిలిచిపోయిన పనులు పూర్తి చేసి వచ్చే సీజన్ నాటికి 1.19 లక్షల ఎకరాలకు నీళ్ళు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారుజగన్ తన విష పత్రిక సాక్షికి మాత్రం యాడ్స్ రూపంలో 300 కోట్లు ఇచ్చుకున్నారు. సాక్షికి ఇచ్చిన ప్రాధాన్యత వెలిగొండ ప్రాజెక్టుకు ఇవ్వలేదు.ప్రాజెక్టు పరిశీలనలో మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయ స్వామి, కార్పొరేషన్ చైర్మన్ లు, కలెక్టర్, యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిఅధికారులు బిజెపి నాయకులు లంక దినకర బాబుపార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మండలంలోని గజ్జలకొండ, నాయుడుపల్లి గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఏవో దేవిరెడ్డి శ్రీనివాసులు కంది పొలాలను సందర్శించి తదనంతరం గ్రామ సభలో ఆయన మాట్లాడుతూ రబీ 2024 -25 సీజన్ నుంచి ప్రధాన మంత్రి ఫసల్ భీమా పథకం లో భాగంగా మినుము పంట కి ఒక ఎకరాకు 103=00 రైతు వాటా క్రింద CSC ద్వారా ప్రీమియం చెల్లించి నట్లయితే నష్టము జరిగినప్పుడు ప్రభుత్వం ఆదు కుంటుందని తెలిపారు. అదేవిధంగా రోజురోజుకు పెరుగుతున్న రసాయన ఎరువుల వినియోగం ద్వారా భూమిలోని సారం తగ్గి, మట్టి జీవాన్ని కోల్పోతుందని తెలిపారు. మట్టిలోని సారాన్ని పెంచి మట్టికి పునర్జీవం పోసేందుకు సేంద్రియ ఎరువులు ఎంతగానో తోడ్పడతాయని, ఈ సేంద్రియ ఎరువుల్లో పచ్చిరొట్ట ఎరువులు అయిన జీలుగలు, జనుమలు, పిల్లిపేసరలు కూడా ఒక భాగం అని తెలిపారు. పొలంలో పంట సాగుచెయ్యని సమయంలో పచ్చిరొట్ట ఎరువులను సాగుచెయ్యాలని. పచ్చిరొట్ట మొక్కలు తక్కువకాల వ్యవధిలోనే ఎదిగి మొక్కలకు అవసరమైన పోషకాలను అందించగలవని వివరించారు. హెచ్.ఓ రమేష్ గారు ఉద్యానవన శాఖ ద్వారా చేపడుతున్న పండ్ల తోటల పై అందిస్తున్న రాయితీ వివరాలను రైతులకు తెలిపారు. .ఈ కార్యక్రమంలో , ఆర్.యస్.కె సిబ్బంది జయంతి, నవీన్, రైతులు పాల్గొన్నారు.

## దీపాలతో దీపావళి నిర్వహించుకుందాం

-చీకటిని పోగొట్టి వెలుగు నింపేదే దీపావళి
-కాలుష్యాన్ని నివారిద్దాం
-ముందస్తు దీపావళి వేడుకల్లో పాంచజన్య శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్





వాతావరణంలో రోజు రోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించడానికి కోసం సనాతన సాంప్ర దాయాలకు అనుగుణంగా దీపాలతో దీపావళి నిర్వహించుకుని కాలుష్యాన్ని నివారిద్దామని పాంచజన్య శ్రీనివాసులు పిలుపునిచ్చారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం పట్టణంలోని పాంచజన్య బ్రిలియంట్స్ ఉన్నత పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా దీపాలను వెలిగించి, వాటిని ప్రదర్శించి కాలుష్య నివారణ కోసం దీపాలతోనే దీపావళిని నిర్వహించుకుందామని ఉపాధ్యాయులు, చిన్నారులు సమాజానికి సంకేతం ఇచ్చారు. అనంతరం పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు మాట్లాడుతూ, చెడుపై మంచి విజయం సాధించడంతో దీపావళి పండుగను సనాతన సాంప్రదాయాలను అనుసరించి నిర్వ హించుకోవడం జరుగుతోందని తెలిపారు. అయితే మారిన కాలానుగుణంగా టపాసులు పేల్చి వాతావరణం కాలుష్యంగా ఏర్పడుతోందని, దీం తోపాటు ప్రపంచం సాంకేతికంగా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందడంతో వీటి ద్వారా వెదజల్లే కాలుష్యం వల్ల వాతావరణం పూర్తిగా కాలుష్యమయం అవుతుందన్నారు. దీనికి తోడు దీపావళిని పురస్కరించుకొని విపరీతంగా టపాసులు పేల్చడం వల్ల వాతావరణం మరింత కాలుష్యం అవుతుందని, దీని వల్ల అందరికీ నష్టాదాయకమన్నారు. వాతావరణ కాలుష్యాన్ని నివారించడం కోసం దీపాలతోనే దీపావళిని నిర్వహించుకుందామన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి కేరింతల కొడుతూ ఆనందోత్సవాల నడమ టపాకాయలు పేల్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నందకుమార్, ఏఓ భాస్కర్, హెచ్ఎం గాయత్రి, పాఠశాల సూపరింటెండెంట్ విజయేంద్ర, ఏ హెచ్ ఎం లు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ట్యాబ్ లు వెనక్కి ఇచ్చిన ఉపాధ్యాయుడు

### ప్రభుత్వం అందించిన ట్యాబులను వెనక్కి ఎలా తీసుకుంటారని వైకాపా నాయకుల వాదన

ప్రజాభూమి,మడకశిర:



రొళ్ల మండల పరిధిలోని కాకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల నుంచి సేకరించిన ట్యాబ్ లను మంగళవారం ఉపాధ్యాయులు వెనక్కి ఇచ్చారు.10 వ తరగతి చదువుతున్న విద్యార్థులు ట్యాబ్ లకు ఇతర సిమ్ లను వాడి గేమ్ లు సినిమా లు ఇతరత్రా దృశ్యలను విద్యార్థులు చూస్తున్నారని పసిగట్టిన ఉపాధ్యాయులు ప్రభుత్వం విద్యార్థులకు అందించిన ట్యాబ్ లను వెనక్కి తీసుకొని పాఠశాలలో భద్రపరచడానికి ప్రయత్నించగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఉప సర్పంచ్ రాజు వైకాపా నాయకులు లోకేష్ బసవరాజు ట్యాబ్లను తిరిగి ఎందుకు తీసుకుంటున్నారని ప్రధానోపాధ్యాయులను ప్రశ్నించడంతో ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.విషయం తెలుసుకొన్న మండల విద్యాశాఖ అధికారి శ్రీధర్ సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి ట్యాబ్ లను ఉపాధ్యాయుల నుంచి తిరిగి విద్యార్థులకు ఇప్పించారు. ఇటు వైకాపా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించిన ట్యాబుల కోసం విద్యార్థులను ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు వైకాపా నాయకులు మండిపడ్డారు.

## టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ శాలువతో సత్కరించిన తాళ్లపల్లి



ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులై భాద్యతలు స్వీకరించిన సందర్భంగా నూకసాని బాలాజీ ని మర్యాదపూర్వకంగా కలిసి దుశాలువ - పూలబోకేతో అభినందనలు శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా టీడీపీ ప్రధానకార్యదర్శి తాళ్ళపల్లి సత్యనారాయణ, టీడీపీ నాయకులు రాచపూడి నాగరాజు, ఆలంపల్లి వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు

## ప్రాచీన వైద్య విధానంతో ఆరోగ్యం

### -ధన్వంతరి జయంతి వేడుకల్లో ఆయూష్ వైద్యురాలు అనూరాధ




ప్రజాభూమి, హిందూపురంటౌన్

ప్రాచీన వైద్య విధానం ఆరోగ్యానికి కీలకమని, ఆయుర్వేదం వ్యాధుల చికిత్సకు అత్యంత పురాతనమైన పద్ధతుల్లో ఒకటిగా పరిగణించ బడుతుందని ఆయూష్ వైద్యురాలు అనూరాధ పేర్కొన్నారు. ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని నిర్వహించుకుంటున్న ఆయుర్వేద దినోత్సవాన్ని హిందూపురం రూరల్ మండలం సంతేబిదనూరు అయూష్ వైద్యాధికారి అనూరాధ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని బాలికల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరంతో పాటు ఆయుర్వేద వైద్యంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ, పురాతన వైద్య విధానం మొత్తం మానవాళి యొక్క ఆరోగ్యకరమైన జీవితానికి ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రతి వంటిల్లు ఒక వైద్యశాల అన్నారు. ప్రతి విషయాన్ని ఆమె సమగ్రంగా వివరించారు. అనంతరం విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి, మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్.ఎం., ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మన సాంప్రదాయాలు మన సాంస్కృతిపై అవగాహన

ప్రజాభూమి, అనంతపురము

తిరుమల-తిరుపతి దేవస్థానములు దాస సాహితీ ప్రాజెక్టు ఆదేశాల మేరకు మన సాంప్రదాయాలు-మన సాంస్కృతి కాపాడుకోవడంలో భాగంగా ధన త్రయోదశిని పురస్కరించుకొని మంగళవారం రాత్రి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సుబ్బలక్ష్మమ్మ, డాక్టర్ దేవరకొండ కౌసల్య ఆధ్వర్యంలో అనంతపురం మొదటి రోడ్డు శివాలయంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇలాంటి సంప్రదాయాన్ని కాపాడుకోవడంలో భాగంగా మన ఓం సంగీత నృత్య కోలాట శిక్షణ సంస్థ ముందుంటుందని విజయమ్మ, సుబ్బలక్ష్మి తెలియజేశారు. కార్యక్రమ నిర్వాహకులు రమ, శిరీష, రాగిణి, అనురాధమ్మ పాల్గొన్నారు.



ప్రజాభూమి


# సెల్ ఫోన్ల రికవరీ..

**10 వేల మైలురాయి దాటిన అనంత జిల్లా**

**ఇప్పటి వరకు జిల్లా పోలీసు శాఖ అందజేసిన మొబైల్ ఫోన్లు 10,195..**

**వీటన్నింటి విలువ సుమారు రూ 18.85 కోట్లు**

**రూ.3.45 కోట్ల విలువ చేసే 1309 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు మంగళవారం అందజేసిన జిల్లా ఎస్పీ పి.జగదీష్**

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము

బాధితులు పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీలో
అనంతపురము జిల్లా పోలీసు శాఖ 10 వేల మైలురాయి దాటి దేశంలోనే రికార్డు సృష్టించింది. ఇప్పటి వరకు జిల్లా పోలీసు శాఖ అందజేసిన మొబైల్ ఫోన్లు 10,195.. కాగా, వీటన్నింటి విలువ సుమారు రూ.18.85 కోట్లు. ఇక మంగళవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో ఏర్పాటుచే రికవరీ మొబైల్ ఫోన్ల మేళాలో రూ.3.45 కోట్ల విలువ చేసే 1309 మొబైల్ ఫోన్లను బాధితులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ అందజేశారు.
ఇది జిల్లా ఎస్పీ మార్కుగా నిలిచింది. మిస్సయ్యి ఇక దొరకవని ఆశలు వదలిన సెల్ ఫోన్లను పోలీసుల ద్వారా అందుకున్న బాధిత వి జిల్లా పోలీసుశాఖ పట్ల హర్షం వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రజల మొబైల్ ఫోన్లు చోరీకు గురై అవి ఇతర రాష్ట్రాలకు చేరినా రికవరీలో జిల్లా పోలీసు శాఖ రాజీ పడకుండా కృషి చేయడం విశేషం. ఇప్పటి వరకు అందజేసిన 10,195 మొబైల్ ఫోన్లలో అనంతపురం జిల్లావాసులకు-6504, శ్రీ సత్య సాయి -1012, కర్నూలు- 589, కడప-401, చిత్తూరు-92, గుంటూరు-81, తిరుపతి-55, నెల్లూరు-53, తూర్పు గోదావరి-38, ప్రకాశం-36, కృష్ణ-35, పశ్చిమ గోదావరి-33, విజయవాడ-28, విజయనగరం-21, కాకినాడ-18, శ్రీకాకుళం-15, ఏలూరు-12, ఒంగోలు-09, విశాఖపట్నం-07 ఉండగా, కర్నాటక - 415, తెలంగాణ-385, కేరళ-93, తమిళనాడు-71, మహారాష్ట్ర-60, పశ్చిమ బెంగాల్ - 39, ఉత్తరప్రదేశ్ - 19, బీహార్-15, అస్సాం-13, రాజస్థాన్-11, ఒడిస్సా-09, గుజరాత్-08, మధ్యప్రదేశ్-05, హర్యాన-03, జమ్ము కాశ్మీర్-03, ఛత్తీస్ ఘడ్-02, జార్కండ్-02, డెహ్రాడూన్-01, డిల్లీ-01, పంజాబ్ -01 చొప్పున ఉన్నాయి.





## చాట్ బాట్ సేవలతో న్యాయం

26-06-2022వ తేదీన జిల్లా పోలీసుశాఖ చాట్ బాట్ సేవలు ప్రారంభించి చోరీకి గురైన, లేదా మిస్సయిన మొబైల్ ఫోన్లను రికవరీ చేసి ప్రజలకు అందజేయడం ప్రారంభించారు. ఇప్పటి వరకు రికవరీ చేసి అందజేసిన 10,195 ఫోన్లలో దేశవ్యాప్తంగా 20 రాష్ట్రాలలోని బాధితులకు ముట్టజెప్పిన ఫోన్లు 1156, మన రాష్ట్రంలోని 19 జిల్లాల బాధితులకు అందజేసినవి 2,535... రికవరీ చేసి అందజేసిన మొబైల్ ఫోన్లు ధర రూ. 499 నుండీ రూ.1,41,000 వరకు ఉన్నాయి. సెల్ ఫోన్ దుకాణం నిర్వాహకులైనా, వ్యక్తులైనా ఎవరైనా సరే అపరిచితులు అమ్మే ఫోన్లను కొనుగోలు చేయొద్దని ఎస్పీ సూచన అమ్మేవారు పరిచయస్తులైనా సరే బిల్లులు, సంబంధిత మొబైల్ ఫోన్ వివరాలు కల్గిన బాక్సు ఉంటేనే కొనండని సూచించారు. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రదేశాలలో మోసపు మాటలతో నమ్మబలికే వారి పట్ల ఇబ్బంది పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

అపరిచితులతో ఫోన్ కొనడం వల్ల ఇటు సెల్ ఫోన్ పోగొట్టుకున్న బాధితుడు, అటు కొన్న వ్యక్తి కూడా నష్టపోతాడని గుర్తించి దూరంగా ఉండాలన్నారు. మొబైల్ ఫోన్లు తస్కరించే వారిపై జిల్లా పోలీసులు ప్రత్యేకంగా ఉంచారు. చాట్ బాట్ సేవల ద్వారా బాధితులకు అనంత పోలీసులు న్యాయం చేస్తున్నారు.

## సి ఈ ఐ ఆర్ ద్వారా నమోదు చేసుకోవాలి

ఫోన్ చోరీకి గురైనా, మిస్ అయినా చాట్ బాట్ లో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సి ఈ ఐ ఆర్ ద్వారా నమోదు చేసుకోవాలి. సి ఈ ఐ ఆర్ లో ఎలా నమోదు చేసుకోవచ్చో చాట్ బాట్ లో సూచనలు ఉన్నాయి. వెంటనే సిమ్, ఐ ఎం ఈ ఐ నంబర్లను బ్లాక్ చేస్తారు. దీనివల్ల సదరు మొబైల్ నంబర్ , మొబైల్ ఫోన్ లో ఉన్న విలువైన సమాచారం దుర్వినియోగం కాకుండా ఉండే వీలుంటుంది.
ప్రజలు పోగొట్టుకున్న సెల్ ఫోన్లు జవాబుదారీగా అందించేందుకు కృషి చేసిన జిల్లా పోలీస్ సైబర్ విభాగం సి.ఐ షేక్ జాకీర్, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## సమాచారం చేరవేయండి

బిల్లు లేకుండా సెల్ ఫోన్ అమ్ముతామంటు నమ్మబలికే వ్యక్తులు మరియు సెల్ ఫోన్ దుకాణాలు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, తదితర ప్రాంతాలలో అనుమానాస్పదంగా సంచరించే వారిపై సమీపంలోని పోలీసు స్టేషన్ కు లేదా డయల్ - 100/112 కు సమాచారం చేరవేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.
"అఫెండర్ సర్వేలెన్స్"ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా నూతన యాప్ "అఫెండర్ సర్వేలెన్స్"ను ఎస్పీ ఆవిష్కరించారు. రౌడీషీటర్లు, కిరాయి హంతకులు, ప్రాపర్టీ అఫెండర్స్, హంతకులు, తదితర నేరస్తుల కదలికలపై నిఘా ఉంచి పర్యవేక్షించడానికి ఈ యాప్ పోలీసులకు దోహదపడుతుంది. జనం రద్దీగా ఉన్న ప్రాంతాలలో ఏవైనా నేరాలకు ఒడిగట్టాలనుకున్నా, రాత్రిళ్లు అనుమానాస్పదంగా నేర రాల చేసేందుకు తిరుగుతున్నా ఈ యాప్ లోని ఫేస్ రికగ్నేషన్ వల్ల బయటపడిపోతారు. ఈ యాప్ ను రూపొందించిన మణికంఠ గౌతంను జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమాలలో అదనపు ఎస్పీ డి.వి.రమణమూర్తి, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, టి.వెంకటేశ్వర్లు, రవిబాబు, శ్రీనివాస్, రామకృష్ణుడు, మహబూబ్ బాషా, సి.ఐ లు ధరణీకిశోర్, క్రాంతికుమార్, షేక్ జాకీర్, ఇస్మాయిల్, పాల్గొన్నారు.

# ఎస్ఎస్ఆర్ -2025 డ్రాఫ్ట్ పబ్లికేషన్ విడుదల

- జిల్లాలో ఓటర్లు 20,20,441 మంది
- పురుష ఓటర్లు 9,98,784 మంది, మహిళా ఓటర్లు 10,21,412 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 245 మంది
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము





అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో మంగళవారం ఎస్ఎస్ఆర్ -2025 డ్రాఫ్ట్ పబ్లికేషన్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. విడుదల చేశారు.
జిల్లాలో ఓటర్లు 20,20,441 ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్ఆర్ -2025లో భాగంగా జిల్లాలో 20,20,441 మంది ఓటర్లు ఉన్నారన్నారు. జిల్లాలోని 2,226 పోలింగ్ స్టేషన్ల పరిధిలో పురుష ఓటర్లు 9,98,784 మంది, మహిళా ఓటర్లు 10,21,412 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 245 మంది ఉన్నారన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు డ్రాఫ్ట్ పబ్లికేషన్ ను విడుదల చేశామన్నారు. ఫైనల్ పబ్లికేషన్ 06.01.2025న విడుదల చేయడం జరుగుతుందన్నారు. ఆయా పోలింగ్ స్టేషన్ల పరిధిలో ఈఆర్వోలు డ్రాఫ్ట్ పబ్లికేషన్లను విడుదల చేసి ప్రదర్శించాలన్నారు.
లి జిల్లాలోని రాయదుర్గం నియోజకవర్గంలో 296 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,30,558 మంది పురుష ఓటర్లు, 1,33,409 మంది మహిళా ఓటర్లు, 42 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,64,009 మంది ఓటర్లు ఉన్నారన్నారు.
- ఉరవకొండ నియోజకవర్గంలో 260 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,10,702 మంది పురుష ఓటర్లు, 1,13,905 మంది మహిళా ఓటర్లు, 28 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,24,635 మంది ఓటర్లు ఉన్నారన్నారు.
- గుంతకల్లు నియోజకవర్గంలో 276 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,33,021 మంది పురుష ఓటర్లు, 1,37,804 మంది మహిళా ఓటర్లు, 74 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,70,899 మంది ఓటర్లు ఉన్నారన్నారు.
- తాడిపత్రి నియోజకవర్గంలో 274 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,23,513 మంది పురుష ఓటర్లు, 1,25,509 మంది మహిళా ఓటర్లు, 25 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,49,047 మంది ఓటర్లు ఉన్నారన్నారు.
- సింగనమల నియోజకవర్గంలో 293 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,23,266 మంది పురుష ఓటర్లు, 1,24,682 మంది మహిళా ఓటర్లు, 29 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,47,977 మంది ఓటర్లు ఉన్నారన్నారు.
- అనంతపురం నియోజకవర్గంలో 285 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,37,943 మంది పురుష ఓటర్లు, 1,43,786 మంది మహిళా ఓటర్లు, 28 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,81,757 మంది ఓటర్లు ఉన్నారన్నారు.
- కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 261 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,14,603 మంది పురుష ఓటర్లు, 1,16,639 మంది మహిళా ఓటర్లు, 5 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,31,249 మంది ఓటర్లు ఉన్నారన్నారు.
- రాప్తాడు నియోజకవర్గంలో 281 పోలింగ్ స్టేషన్లు ఉండగా, అందులో 1,25,178 మంది పురుష ఓటర్లు, 1,25,678 మంది మహిళా ఓటర్లు, 12 మంది థర్డ్ జెండర్ ఓటర్లు కలిపి మొత్తం 2,50,868 మంది ఓటర్లు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ కో ఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజు, ఈడిటిలు సుజాత, వరప్రసాద్, సువర్ణ, రామకృష్ణ, నాగేంద్ర, హాబీబా, ఆంజనేయప్రసాద్, ఐటి ప్రోగ్రామ్ ఇంజనీర్ శివశంకర్ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో చిత్తశుద్ధితో పని చేయాలి

- **కేంద్రం, రాష్ట్రం నుంచి జిల్లాకు ఎక్కువ నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేయాలి**
- **అనంతపురం పార్లమెంట్ సభ్యులు మరియు దిశ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణ**
- **కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకోవాలి.. లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి**
- **జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.**




ప్రజాభూమి, అనంతపురము

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు, దిశ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణ ఆదేశించారు.
అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో మంగళవారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం ఎంపీ, దిశ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణ అధ్యక్షతన నిర్వహించగా, సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ., జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ శివరామిరెడ్డి, నగర పాలక సంస్థ మేయర్ వసీం, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఏ.మలోల, జడ్పి సిఈఓ వెంకటసుబ్బయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ, దిశ చైర్మన్ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కలయికతో ఏర్పడిన ఎన్డీఏ ప్రభుత్వంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతోందని, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. దేశంలోనే అత్యల్ప వర్షపాతం నమోదు కావడంలో అనంతపురం జిల్లా రెండవ స్థానంలో ఉందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి వస్తున్న నిధులు సకాలంలో ఖర్చు చేయడం చేయాలన్నారు. రాష్ట్ర, కేంద్రం నుంచి జిల్లాకు ఎక్కువ నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన వాటిని ఖర్చు పెట్టకపోతే అది అధికారుల తప్పు అవుతుందని, గడువులోపు ఖర్చు చేయకపోతే నిధులు వెనక్కి వెళ్లే ప్రమాదం ఉందని, అన్ని కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను తప్పనిసరిగా పూర్తి చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పథకాల అమలులో ఏవైనా లోటుపాట్లు ఉంటే తమకు తెలియజేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యాన శాఖ ద్వారా రైతులకు అందిస్తున్న పథకాలపై జిల్లా స్థాయిలోనే కాకుండా మండల స్థాయిలో కూడా రైతులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అవగాహన కల్పించాలన్నారు. రైతులు పండించే ఉద్యాన పంటలను ఇతర ప్రాంతాలకు తరలించి వారు మరింత లాభాలు పొందేందుకుగాను కిసాన్ రైలు నడపాలని రైల్వే శాఖ జనరల్ మేనేజర్ ని అడిగానన్నారు. జిల్లా నుంచి మళ్లీ కిసాన్ రైలు ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. జలశక్తి అభయాన్ కింద గుత్తి కోటలో అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. పర్యాటక ప్రాంతాలు, ఆలయాల వద్ద ప్లాస్టిక్ రహిత జోన్లుగా సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని, అక్కడ జలశక్తి ఆభయాన్ పథకం ద్వారా నీటి సంరక్షణ పనులు చేపట్టాలన్నారు. జిల్లాలో పాడి రైతులకు మేలు కల్పించే పశువుల పాకలపై( కౌషెడ్స్) వీలైనంత ఎక్కువ దరఖాస్తులు తీసుకోవాలని, వాటిని కేంద్రం నుంచి మంజూరు చేయించే బాధ్యత తాను తీసుకుంటానని తెలిపారు. సిరికల్చర్ షెడ్స్ ఉపాధి హామీ ద్వారా చేపట్టే ఉత్తర్వులు తన వద్ద ఉన్నాయని, షెడ్స్ అవసరమున్న రైతులకు సిరికల్చర్ షెడ్స్ నిర్మించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానమంత్రి భారతీయ జనఔషధి కేంద్రాల ఏర్పాటుపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని రాయదుర్గం, గుంతకల్, తదితర పట్టణాలలో ఆసుపత్రులు ఉన్నాయని, అక్కడ కేంద్రాలు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కేంద్రాల ఏర్పాటుకు ముందుకొచ్చే ఔత్సాహికులను గుర్తించి షాపులు కేటాయించాలన్నారు. జిల్లా ప్రధాన కేంద్రంలోని సర్వజన ఆసుపత్రికి ఎంపీ నిధులతో విశ్రాంతిభవన ఏర్పాటుపై ప్రతిపాదనలు ఇదివరకే కోరడం జరిగిందని, వాటిని త్వరితగతిన సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో గృహనిర్మాణాలకు సంబంధించి పీఎంఏవై కింద 75,967 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 35 వేల వరకు మాత్రమే ఇల్లు పూర్తయ్యాయని, లక్ష్యానికి అనుగుణంగా పిల్ల నిర్మాణం జరగడంలేదని, వాటిని ఈ ఏడాది డిసెంబర్ 31 లోపు పూర్తి చేయాలన్నారు. గతంలో గృహ నిర్మాణాలను నిర్మించేందుకు ముందుకు వచ్చిన కాంట్రాక్టర్లు పనులు చేయకుంటే వారి స్థానంలో కొత్తవారినైనా తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం కింద సోలార్ రూఫ్ టాప్ ను నిర్మించుకోవడంపై అద్దెకున్న గృహస్తులు ఆసక్తి చూపుతున్నప్పటికీ ఆ గృహ యజమానులు ఒప్పుకోవడం లేదన్నారు. ప్రత్యేకించి ఆగృహ యజమానులతో సమావేశాలు ఏర్పాటు చేసి వారితో ఎంఓయూ కుదుర్చుకునేలా చర్యలు తీసుకోవాలని, తద్వారా జిల్లాలో ఆ పథకాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని ఎంపీ అధికారులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను లక్ష్యాల మేరకు అమలు చేసేందుకు అధికారులు బాధ్యతగా పనిచేయాలన్నారు. కాగా,
జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ పథకాలపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించుకోవాలి. లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, జిల్లాలో ఇటీవల కురిసిన కాల వర్షాలకు వేరుశనగ, వరి పంటలకు నష్టం జరిగిందని, పశువులు మృతి చెంది పాడి రైతులు తీవ్రంగా నష్టపోయారని, రైతులు అందరినీ ఆదుకోవాలన్నారు.
ఎమ్మెల్సీ శివరామిరెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. నగర పాలక సంస్థ మేయర్ వసీం మాట్లాడుతూ నగరంలో ఉన్న నడిమి వంక, మరువ వంకలలో వర్షాలు వచ్చిన ఎలాంటి ఇబ్బందికి ఆస్కారం లేకుండా శుభ్రం చేసిన జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, సిపిఓ అశోక్ కుమార్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ సంపత్ కుమార్, సివిల్ సప్లై డిఎం రమేష్ రెడ్డి, డ్వామా పిడి సలిం భాష, డీఆర్డీఏ పిడి ఈశ్వరయ్య, ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, డిసిఓ అరుణకుమారి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథ రెడ్డి, డిఈఓ ప్రసాద్ బాబు, బీసీ వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, సర్వే ఏడి రూప్ల నాయక్, రెడ్స్ సంస్థ భానుజ, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, పాల్గొన్నారు.

ప్రజాభూమి
సత్యసాయి, అనంతపురం

## మహేశ్వరమ్మ, గురుమూర్తి స్వాముల మండల పూజ
### రెండు రోజులుగా ఆలయంలో హెూమాలు.



ప్రజా భూమి, లేపాక్షి

మండల పరిధిలోని ఎం వెంకటాపురం గ్రామంలో గ్రామ దేవతలు మహేశ్వరమ్మ, గురుమూర్తి స్వాముల మండల పూజా కార్యక్రమం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ ఆలయాల్లో స్వాముల వారి విగ్రహాలను ప్రతిష్టించి 41 రోజులు పూర్తయ్యాయి. దీంతో రెండు రోజులుగా గ్రామ దేవత మహేశ్వరమ్మ ఆలయంలో వివిధ హెూమాలను నిర్వహించారు. రెండవ రోజు మంగళవారం మహేశ్వరమ్మ, గురుమూర్తి స్వాములకు అభిషేక అర్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో స్వామివారి విగ్రహాలను అందంగా అలంకరించారు. మహేశ్వరమ్మకు కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తజన సందోహం మధ్యన జరిగిన పూజా కార్యక్రమం కన్నుల పండుగగా సాగింది. అనంతరం ఉపవాస దీక్షతో మహిళలు ప్రత్యేకంగా అలంకరించిన జ్యోతులను ఇంటి నుండి గ్రామ వీధుల గుండా ఆలయానికి భక్తి శ్రద్ధలతో తీసుకువచ్చి స్వామివార్లకు అర్పించారు. అనంతరం మహిళలు స్వామివార్లకు విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం వెంకటాపురం గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో మండల పూజలో పాల్గొన్నారు.

## లేపాక్షి జెడ్పిటిసి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి 20 వేలు ఆర్థిక సహకారం.

ప్రజా భూమి, లేపాక్షి:



మండల కేంద్రమైన లేపాక్షిలో నిర్మిస్తున్న దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి లేపాక్షి మండల జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు బాణాల శ్రీనివాసరెడ్డి 20వేల రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ, నిస్వార్థంతో, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సమాజానికి నాలుగో స్తంభమైన పాత్రికేయులకు అవసరమైన ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహకారాన్ని అందించడం జరిగిందన్నారు. అంతేగాక నిర్మాణానంతరం కూడా పాత్రికేయుల కోసం మరికొంత సహకారాన్ని అందిస్తానాని పేర్కొన్నారు. అదేవిధంగా కొండూరు గ్రామానికి చెందిన ఈడిగ సతీష్ కుమార్ 15, 116 రూపాయలను ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఆర్థిక సాయం చేశారు. మాజీ సర్పంచ్ శ్రీ రామప్ప 5,116వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గోవర్ధన్ బాబు, సుబ్బరాయుడు, అశోక్, నటేష్, ప్రకాష్ లు పాల్గొన్నారు.

## లేపాక్షి జెడ్పిటిసి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి 20 వేలు ఆర్థిక సహకారం.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో నిర్మిస్తున్న దుర్గాదేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి లేపాక్షి మండల జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు బాణాల శ్రీనివాసరెడ్డి 20వేల రూపాయలు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ, నిస్వార్థంతో, ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సమాజానికి నాలుగో స్తంభమైన పాత్రికేయులకు అవసరమైన ప్రెస్ క్లబ్ నిర్మాణానికి తన వంతుగా ఆర్థిక సహకారాన్ని అందించడం జరిగిందన్నారు. అంతేగాక నిర్మాణానంతరం కూడా పాత్రికేయుల కోసం మరికొంత సహకారాన్ని అందిస్తానాని పేర్కొన్నారు. అదేవిధంగా కొండూరు గ్రామానికి చెందిన ఈడిగ సతీష్ కుమార్ 15, 116 రూపాయలను ప్రెస్ క్లబ్ నిర్మాణానికి ఆర్థిక సాయం చేశారు. మాజీ సర్పంచ్ శ్రీ రామప్ప 5,116వేల రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు గోవర్ధన్ బాబు, సుబ్బరాయుడు, అశోక్, నటేష్, ప్రకాష్ లు పాల్గొన్నారు.

## నైపుణ్యగణన పటిష్టంగా నిర్వహించాలి
### -నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు-మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురంటౌన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నైపుణ్య గణన కార్యక్రమం మార్గదర్శకాల ప్రకారం పటిష్టంగా నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం పురపాలక సంఘ వ్యాప్తంగా ఉన్న ఎన్యుమరేటర్లకు కమిషనర్ తన చాంబర్ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పురపాలక సంఘ వ్యాప్తంగా 38 వార్డులకు ఎంపిక చేసిన ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబాలలో 15 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల మధ్య వయసు గల వారి వివరాలను సేకరించడంతో పాటు వారి ఆసక్తికి అనుగుణంగా ఎలాంటి ఉద్యోగం, శిక్షణ, స్వయం ఉపాధి, సొంత వ్యాపారం అవసరమా అనే కోణంలో విచారించి వారి అవసరాలు, ఆశయాలు పూర్తిగా ప్రతిబింబించే విధంగా ప్రశ్నావళిని నింపాలన్నారు. 8 సెక్టార్ల లో 85 ప్రశ్నలతో కూడిన ప్రశ్నావళిని పూర్తి వివరాలతో నింపడం జరుగుతుందన్నారు. తదుపరి వారి యొక్క ఆదాయం, జీవనోపాదులు పెంపుదలకు వారి ఆసక్తికి అనుగుణంగా ఈ ప్రాంత భౌగోళిక పరిస్థితులు, వనరులు, వాటి ద్వారా స్థానికంగా లభించే ఉపాధి అంశాలను క్రోడీకరించి అందుకు అనువైన అవకాశాలు కల్పనకు ప్రభుత్వపరంగా చర్యలు చేపడతారన్నారు. ఇందుకు అవసరమైన మొబైల్ యాప్ సిద్ధం చేశారన్నారు. ఇప్పటికే ఎన్యుమరేటర్లు, కుటుంబాలకు సంబంధించిన మ్యాపింగ్ ను పూర్తి చేయకుంటే వెంటనే పూర్తి చేయాలన్నారు. నవంబర్ మొదటి వారం నుండి నైపుణ్య గణన ప్రక్రియ ఆరంభమవుతుందన్నారు. సచివాలయాలు, నైపుణ్యాభివృద్ధి శాఖ, సీడాప్, న్యాక్ విభాగాల సిబ్బంది నైపుణ్య గణన కార్యక్రమంలో పాలుపంచుకుంటారన్నారు. కార్యక్రమాన్ని నైపుణ అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యాలయం నుండి నిరంతరం పర్యవేక్షిస్తారన్నారు. యువతలో నైపుణ్యాలను గుర్తించి, అవసరమైన నైపుణ్యాభివృద్ధి అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడం నైపుణ్య గణన ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమన్నారు. వచ్చే ఐదేళ్లలో రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించిందన్నారు. ప్రతి పాలిటెక్నిక్, ఐటీఐ పాసైన ప్రతి ఒక్కరూ సంస్థ నుండి బయటకు వచ్చిన వెంటనే వారికి ఉపాధి అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. ఇందులో నిర్లక్ష్యం చేయకుండా పకడ్బందీగా సర్వే చేపట్టాలన్నారు.



## విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాలి

**అంతర్జాతీయ చెస్ ఆర్బిటర్ ఉదయ్ కుమార్ నాయుడు.**
**లేపాక్షి నవోదయ లో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు.**

ప్రజాభూమి, లేపాక్షి






నేటి ఆధునిక సమాజంలో ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అంతర్జాతీయ చెస్ ఆర్బిటర్ ఉదయ్ కుమార్ నాయుడు పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన లేపాక్షి లోని జవహర్ నవోదయ విద్యాలయలో రెండు రోజులపాటు నిర్వహించే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జవహర్ నవోదయ విద్యాలయ ప్రధానాచార్యులు నాగరాజు, చెస్ రాష్ట్ర పరిశీలకులు ఉమేష్ కుమార్, ఎఫ్ ఐ డి ఈ ఆర్బిటర్ ఆదిరత్నకుమార్, సీనియర్ నేషనల్ ఆర్బిటర్ శివకృష్ణ, మండల విద్యాధికారి కుళ్లాయప్ప, సత్య సాయి జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి మురార్జీ యాదవులు జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం రాష్ట్రస్థాయి చెస్ క్యాంప్ ఆర్గనైజర్ సురేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ, నేటి సమాజంలో ప్రతి విద్యార్థి విద్యతోపాటు క్రీడల్లో కూడా రాణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచ దేశాల్లో సమైక్యత చాటి చెప్పేందుకు విద్యతో పాటు క్రీడలు కూడా ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయన్నారు. ప్రథమ తరగతి నుండి ఉన్నత స్థాయి వరకు ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా గుర్తింపు పొందాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రతి ఉద్యోగంలో కూడా క్రీడల కోట ఉంటుందన్నది ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాల్సిన విషయమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలల నుండి చెస్ ఆట లో నిష్ణాతులైన క్రీడాకారులను జిల్లాకు ఐదుగురు అబ్బాయిలు, ఐదుగురు అమ్మాయిలను ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి చెస్ పోటీలకు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. రెండు రోజులపాటు నిర్వహించనున్న ఈ చెస్ పోటీల్లో పాల్గొన్న 130 మంది క్రీడాకారుల్లో అత్యంత ప్రతిభ కనపరచిన ఐదుగురిని ఎంపిక చేసి జాతీయ స్థాయికి పంపడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ చెస్ పోటీల రాష్ట్ర పరిశీలకులుగా ఉమేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఓరియంటల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిసిగిరి, జిల్లా పీఈటీల సంఘం అధ్యక్షులు శివకుమార్ ,కార్యదర్శి వెంకటేష్ లతోపాటు దాదాపు 40 మందికి పైగా పీఈటీలు, పీడీలు పాల్గొన్నారు.

## తాడిపత్రిలో పురాతన దేవాలయాలను పరిరక్షించండి

### దేవాదాయశాఖ కమీషనర్ కు జేసీ ప్రభాకర్ రెడ్డి బహిరంగ లేఖ

ప్రజాభూమి, తాడిపత్రి:

తాడిపత్రి పట్టణంలో విజయనగర రాజులు నిర్మించిన శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయం, శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయాలను పరిరక్షించాలని కోరుతూ మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి రాష్ట్ర దేవాదాయశాఖ కమీషనర్ కు మంగళవారం బహిరంగ లేఖ వ్రాశారు. ఈలేఖలో అనంతపురం జిల్లా అనగానే కరువు,కాటకాలకి పెట్టింది పేరుయని, అలాంటి మా జిల్లాలో తాడిపత్రికి మాత్రం ఒక ప్రత్యేకత ఉందని తెలిపారు. తాడిపత్రి నియోజకవర్గంలో నాపరాళ్ళ పరిశ్రమలు, సిమెంట్, స్టీల్ పరిశ్రమలు ఉండటంతో ప్రజలు కూడు, గూడు, గుడ్డకు లోటు లేకుండా జీవిస్తున్నారని తెలిపారు. తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఉన్న అనంతపురం జిల్లాలో తాడిపత్రి కాస్తో, కూస్తో నయంగా ఉందని అంటే దాని స్థల ప్రభావంగా తాము భావిస్తామని తెలిపారు.

ఇది శ్రీరాముడు నడయాడిన నేలయని, శ్రీ రాముడి చేతుల మీదుగా ఇక్కడ వెలసిన శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయం ధక్షిణ కాశీగా సుప్రసిద్ధి గాంచిందన్నారు. విజయనగర రాజులు తాడిపత్రికి 178 కిలోమీటర్ల దూరం ఉండే హంపీలో దేవాలయాలను నిర్మించాక, కేవలం తాడిపత్రిలో శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని, శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయాన్ని నిర్మించారని తెలిపారు. తమ బాల్యంలో తాము పాఠ్యపుస్తకాల్లో పెన్నా నది పరివాహక ప్రాంతంలో కుందేళ్ళు వేట కుక్కలను తరిమిన ప్రాంతంగా వర్ణించారని చదివామని తెలిపారు. అంతటి స్థల



ప్రభావం ఉంది కాబట్టే విజయనగర రాజులు హంపి తరువాత మా తాడిపత్రిలో శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయం, శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయం నిర్మించారని తెలిపారు. వీటిని మేము కేవలం దేవాల యాలుగా మాత్రమే భావించడం లేదని, ఇది మా సంపదయని, మా భాద్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ దేవాలయాలను కాపాడుకోవడం మా భాద్యత. దీనిని ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా వారు జాతీయ సంపదగా కూడా గుర్తించారని తెలిపారు. కానీ ఈ దేవాలయాల అభివృద్ధి, మనుగడ గురించి మాత్రం మరచిపోయారన్నారు. మా తాడిపత్రికి జీవనోపాదిగా నేడు అనేక నాపరాళ్ళ పరిశ్రమలు, సిమెంట్, స్టీల్ పరిశ్రమలు, ఉన్నాయంటే అది మా తాడిపత్రి ప్రజలు చేసుకున్న పుణ్యమని, మా తాడిపత్రికి ఉన్న స్థల ప్రభావంగా భావిస్తామన్నారు. ఎందుకంటే నాపరాళ్ళ గనులు ఉండేది కర్నూలు జిల్లాలోయని, సిమెంట్, స్టీల్ కి సంభందించిన ముడిసరుకు లభించేది కూడా కర్నూలు, కడప జిల్లాలలోయని ఐనా పరిశ్రమలు మొత్తం మా తాడిపత్రిలో ఉండటానికి గల కారణం ఇంతటి ప్రాముఖ్యత కలిగిన దేవాలయాలు వెలసిన ఈ తాడిపత్రి స్థల ప్రభవమేయని ఘంటాపథంగా చెప్పగలమన్నారు. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ దేవాలయలపై మాత్రం దేవా దాయశాఖ అత్యంత నిర్లక్షం వహిస్తోందని, పైగా ఈ దేవాలయాల హుండీ ఆదాయాన్ని దేవాదాయశాఖ వారు స్వాదీనం చేసుకుంటారని, కానీ దేవాలయంలో ఒక విద్యుత్ బల్బు వేయడానికి కూడా డబ్బు ఖర్చు చేయడం లేదన్నారు. ఆర్కియాలజీ సర్వే ఆఫ్ ఇండియా అధికారులు ఐతే ఆలయం నైరుతీ దిశలో ఉన్న కళ్యాణ మండపం 2019 సంవత్సరంలో కూలిపోతే ఈ రోజు వరకు దానిని పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.దీని కారణంగా ఆలయంలో జరగాల్సిన కుంభాబిషేకం గత ఐదు సంవత్సరాలుగా జరగడం లేదన్నారు. పైగా దానికి ఏదైనా మరమ్మతులు చేస్తామని భక్తులు ముందుకు వస్తే, దేవాదాయ శాఖ అధికారులు అడ్డుపడు తారన్నారు. ఆలయానికి వచ్చే రోడ్డు బాగోలేదని, రోడ్డు వేస్తాం అంటే దానికి కూడా అడ్డుపడు తున్నారని తెలిపారు. దేవాలయాలకు సంభందించి దేవాదాయశాఖ అధికారులు కార్యనిర్వహణ అధికారి, సూపరింటెండెంట్ లు మాత్రం ప్రతినెల జీతాలు పొందుతూ సొమ్ము చేసుకుంటు న్నారు తప్ప దేవాలయాల బాగోగులు పట్టించుకునే వారు కరువయ్యారని తెలిపారు.

దేవాదాయశాఖ వారు ఇప్పుడు హుండీ ఆదాయాన్ని స్వాధీనం చేసుకోవాలని చూస్తున్నారని, తాము దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముందు దేవాలయంలో జరగాల్సిన మరమ్మతుల గురించి వచ్చే నెల 15వ తేదీలోపు సమావేశం ఏర్పాటు చేసి, మరమ్మతులు మొదలు పెట్టకపోతే తాడిపత్రి ప్రజలే కోటి రూపాయలు ఖర్చుతో దేవాలయాన్ని పూర్వవైభవం తీసుకొని వస్తారన్నారు. అంతేకాకుండా ఈలోపుగా హుండీ ఆదాయాన్ని లెక్కించడం, లేదా స్వాధీనం చేసుకోవడం మాత్రం జరగకూడదని ముక్తకంఠం తో తెలియచేస్తున్నామన్నారు.

## చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవాలి
### -హిందూపురంలో చేనేత క్లస్టర్-ప్రభుత్వం ద్వారా చేనేత కార్మికులకు రాయితీలు
### -ముద్ర రుణాల్లో 20 శాతం సబ్సిడీ - జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి రామకృష్ణ

ప్రజాభూమి,హిందూపురం టౌన్



చేనేత కార్మికులు నూతన చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవాలని జిల్లా చేనేత, జౌళి శాఖ అధికారి రామకృష్ణ సూచించారు. మంగళవారం పట్టణంలోని తెలుగు చేనేత కార్మిక శిక్షణ కేంద్రంలో నూతన చేనేత కార్మిక పథకాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నుండి ఎన్నో పథకాల ప్రయోజనాలను పొందవచ్చని తెలిపారు. తద్వారా కార్మికుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. సహకార సంఘంలోని సభ్యులకు చేనేత ముడి సరుకులపై ఐదు శాతం జీఎస్టీ రాయితీ ఉంటుందన్నారు. అలాగే 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం ఒనగూరుతుందని చెప్పారు. అలాగే ప్రభుత్వం అందించే త్రిఫ్ట్ ఫండ్ తో పాటు ఆర్ ఎం ఎస్ ఎస్ పథకం కింద యార్న్ కొనుగోలులో 15% సబ్సిడీ ఉంటుందన్నారు. ముఖ్యంగా చేనేత సహకార సంఘంలోని సభ్యులందరూ ముద్రా రుణాల కోసం దరఖాస్తు చేసుకోమన్నారు. రుణాలు మంజూరైన కార్మికులకు 20 శాతం సబ్సిడీ లభిస్తుందని రామకృష్ణ తెలిపారు. ఆర్ ఎం ఎం ఎస్ పథకం కింద చేనేత కార్మికులకే కాకుండా, కంపెనీలకు, ఉత్పత్తిదారులకు సైతం సబ్సిడీ మంజూరవుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు హిందూపురం ప్రాంతంలో చేనేత క్లస్టర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చేనేత కార్మికులకు జాకార్డులు, లిఫ్టింగ్ యంత్రాలు 90% సబ్సిడీతో అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. అంతేకాకుండా జిల్లాలో 50 సంవత్సరాలు పైబడిన చేనేత కార్మికులు 12712 మందికి ప్రతినెలా రూ.4 వేల వంతున పెన్షన్లు అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. అర్హత కలిగిన చేనేత కార్మికులందరూ చేనేత క్లస్టర్ ద్వారా అమలు చేసే పథకాలను సద్వినియోగం చేసుకుంటూ తమ జీవన ప్రమాణాలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అధికారులు, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## క్లీన్ ఆంధ్రప్రదేశ్ పై విస్తృత అవగాహన కల్పించాలి
### - ఐదు వార్డుల్లో పైలెట్ ప్రాజెక్టు అమలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పురపాలక సంఘం వ్యాప్తంగా వార్డు ప్రజలకు క్లీన్ ఆంధ్రప్రదేశ్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు సూచించారు. మంగళవారం కమిషనర్ తన చాంబర్ లో శానిటరీ ఇన్స్ పెక్టర్లు శంకర్, నిజాంలతో కలిసి శానిటేషన్ కార్యదర్శులు, మెప్మా సిబ్బందితో క్లీన్ ఆంధ్రప్రదేశ్ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ సంఘం శ్రీనివాసులు మాట్లాడుతూ, పురపాలక సంఘంలో 21, 23, 25, 26, 30 వార్డులను పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఆయా వార్డులలో శానిటేషన్ కార్యదర్శులు, మెప్మా అర్పీలు, మెప్మా మహిళలు అందరూ కలిసి ప్రజలకు క్లీన్ ఆంధ్రప్రదేశ్ పై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తను వేరు చేసి చెత్త బండికే ఇచ్చే విధంగా చూడాలన్నారు. ఇకపై పురపాలక సంఘం వ్యాప్తంగా చెత్త కుండీలు లేని విధంగా చేద్దామన్నారు. ఈ కార్యక్రమాన్ని అందరూ కలిసి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈలు, ఎఈతో పాటు సచివాలయ కార్యదర్శులు, మెప్మా మహిళలు పాల్గొన్నారు.



## ఆటోను ఢీకొన్నకారు
## - ఒకరు మృతి, ఆరుగురికి గాయాలు
### బాధితులను పరామర్శించిన తుమ్మలమనోహర్

ప్రజాభూమి, ముదిగుబ్బ

పట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో నాగారెడ్డిపల్లి సమీపాన మంగళవారం జాతీయ రహదారిపై కారు ఆటోను ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా ఆరుగురికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన మేరకు వివరాలు ఇలాఉన్నాయి. కదిరి నుండి మొలకవేమల వైపు ప్రయాణికులతో వస్తున్న ఆటోను అనంతపురం నుండి కదిరి వైపు వెళ్తున్న కారు ఢీకొనగా ఆటోలో ప్రయాణిస్తున్న నల్లమాడకు చెందిన విష్ణువర్ధన్ అను యువకుడు అక్కడకక్కడే మృతి చెందగా కారులో ఉన్న సిఐ అరుణ్ భాష తోపాటు ఆటో డ్రైవర్ వెంకటరమణ అందులోఉన్న పాముదుర్తి కొట్టాలకు చెందిన లక్ష్మీబాయి, రామునాయక్, గుడ్డంపల్లి తండాకు చెందిన రమావత్ హనీభాయ్, నాగారెడ్డిపల్లికి చెందిన నరసింహులు తీవ్రగాయాల పాలయ్యారు. విషయం తెలుసుకున్న ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాలశ్రీరామ్ ఆదేశాలమేరకు ముదిగుబ్బ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మలమనోహర్ నాయుడు ఘటనాస్థలానికి చేరుకొని గాయాలపాలైన వారికి మెరుగైన చికిత్సలు అందేలా అధికారులతో మాట్లాడి సహాయకచర్యలకు తనవంతు ప్రయత్నాలు చేపట్టారు. అనంతరం సిఐ శ్యామ్ రావు తో మాట్లాడి ట్రాఫిక్ క్రమబద్ధీకరణతో పాటు ఆసుపత్రికి క్షతగాత్రులను తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేపట్టారు. అనంతరం తుమ్మల మనోహర్, కొలసానిచంద్ర మృతుడి బంధువులతో మాట్లాడి అంత్యక్రియలకు అవసరమైన సహాయక చర్యలుచేపట్టి ప్రభుత్వ సహాయం అందేలా చూస్తామని ధైర్యం చెప్పారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH.and Published from D.No.30-251,WARDNO.4,BUDDAYAPALLY VILLAGE, CHINNACHOWK, YSRDISTRICT-516002, ANDHRAPRADESH Editor :A.RAMAMOHANREDDY,CELL: 9502116677